జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన
నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది
వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 7 సంచిక 71 | హైదరాబాద్, మే 27 శనివారం 2023 | 8 పేజీలు | వెల : 5.00

## ఆరు జిల్లాల్లోనే...

**అత్యధికంగా కొత్తగూడెం జిల్లాలో 1.51 లక్షల ఎకరాలు**

# పోడు పట్టాలెక్కువ

### తక్కువగా నారాయణపేటలో.. 8 ఎకరాలు, పెద్దపల్లి జిల్లాలో ఎకరం

### లక్షన్నర మంది పోడు పట్టాదారులు.. 4.05 లక్షల ఎకరాలు



హైదరాబాద్, : రాష్ట్రంలో అత్యధికంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పోడు భూములు ఉన్నాయని ప్రభుత్వం తెలిపింది. ఈ జిల్లాలో 1.51 లక్షల ఎకరాల్లో పోడు సాగవుతున్నట్లు ధ్రువీకరించింది. ఇక్కడ 50,595 మంది పోడు పట్టాదారులు ఉన్నారని చెప్పింది. ఏ జిల్లాలో ఎన్ని ఎకరాలు పోడు సాగు, పోడు పట్టాదారులు ఉన్నారనే వివరాలను ప్రభుత్వం తాజాగా వెల్లడించింది. దీని ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా 1.50 లక్షల మంది పోడుదారులు ఉండగా, వీరి చేతుల్లో 4.05 లక్షల ఎకరాల్లో పోడు భూమి సాగవుతున్నది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాతో పాటు మరో ఐదు జిల్లాల్లోనే ఎక్కువగా పోడు భూములను ప్రభుత్వం గుర్తించింది. మహబూబాబాద్, కుమ్రం భీం ఆసిఫాబాద్, ఆదిలాబాద్, ములుగు, నిర్మల్ జిల్లాల్లో 1,17,713 పోడు పట్టాదారులు ఉండగా, 3.36 లక్షల ఎకరాల పోడు భూమి సాగు చేసుకుంటున్నారు. (మిగతా 2లో..)

## 'రాజదండం'పై కాంగ్రెస్, బీజేపీ మధ్య

# తాజా రగడ..



న్యూఢిల్లీ: పార్లమెంటు కొత్త భవనం ప్రారంభోత్సవం వేళ ఒక్కసారిగా తెరపైకి వచ్చిన 'రాజదండం' వ్యవహారం మరోసారి కాంగ్రెస్, బీజేపీ మధ్య మాటల యుద్ధానికి దారితీసింది. అధికార మార్పిడికి రాజదండం ప్రతీక అని, బ్రిటిషర్లు దేశాన్ని విడిచిపెడుతూ అధికార మార్పిడికి సంకేతంగా రాజదండం ఇచ్చివెళ్లారని బీజేపీ చెబుతుండగా, అదంతా బోగస్ అని, అందుకు సంబంధించిన లిఖితపూర్వకమైన ఆధారాలేవీ కాంగ్రెస్ తాజాగా విమర్శించింది. దీనిపై బీజేపీ భగ్గుమంది. భారతీయ సంస్కృతి, సంప్రదాయలను ఇంతగా ఎందుకు ద్వేషిస్తోందని కేంద్ర హోం మంత్రి వరుస ట్వీట్లలో ఆ పార్టీపై మండిపడ్డారు. "భారతదేశ విముక్తికి సంకేతంగా తమిళనాడుకు చెందిన శైవమఠం స్వామీజీల నుంచి పవిత్రమైన రాజదండాన్ని పండిట్ నెహ్రూ స్వీకరించారు. కానీ దానిని ఒక వాకింగ్ స్టిక్‌లాగే మ్యూజియంలో పెట్టేశారు. ఇది మరో సిగ్గుమాలిన చర్య" అని అమిత్‌షా విమర్శించారు. స్వాతంత్ర్యం వచ్చిన సందర్భంలో తిరువాడుతురై మఠం కూడా సింగోల్ ప్రాముఖ్యాన్ని వెల్లడించిందని, ఇదంతా బోగస్ అని కాంగ్రెస్ ఇప్పుడు అంటోందని అన్నారు. కాంగ్రెస్ తన ప్రవర్తన గురించి పునరాలోలించుకోవాలని అమిత్‌షా ఘాటు వ్యాఖ్యలు చేశారు. దీనికి ముందు, కాంగ్రెస్ సీనియర్ నేత జైరామ్ రమేష్ మాట్లాడుతూ, తమిళనాడులో రాజకీయ ప్రయోజనాల కోసం రాజదండాన్ని మోదీ, ఆయన భజన బృందం ఉపయోగించుకుంటున్నాయని విమర్శించారు. అధికార బదిలీకి రాజదండం ప్రతీక అని మౌంట్‌బాటన్, రాజాజీ, నెహ్రూ చెప్పినట్టు లిఖితపూర్వక సాక్ష్యాలు ఏవీ లేవన్నారు. ఇదంతా ఓ బోగస్ అని కొట్టివేశారు. కొత్త పార్లమెంటులోని లోక్‌సభ స్పీకర్ వేదక సమీపంలో ఈనెల రాజదండం కొలువు తీరుతోంది.

## జూన్ లో కొత్త కలెక్టరేట్లను ప్రారంభించనున్న కెసిఆర్



హైదరాబాద్ : పరిపాలన సౌలభ్యం కోసం రాష్ట్రంలోని కొత్త జిల్లాల్లో కొత్తగా ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్లను నిర్మిస్తున్నది.. దీనిలో భాగంగా నిర్మాణాలు పూర్తి అయిన పలు కలెక్టర్లలో ఇప్పటికే కార్యకలాపాలు కొనసాగుతున్నాయి..మరికొన్నినిర్మాణ దశలో ఉన్నాయి.. ఇది ఇలా ఉంటే దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మరో నాలుగు జిల్లాల కలెక్టరేట్లను ప్రారంభించేందుకు ఏర్పాట్లు సిద్ధం చేశారు. జూన్ 4వ తేదీన నిర్మల్, 6న నాగర్‌కర్నూల్, 9న మంచిర్యాల, జూన్ 12వ తేదీన గద్వాల జిల్లా కలెక్టరేట్లను సీఎం కేసీఆర్ ప్రారంభించనున్నారు. ఈ నాలుగు జిల్లాల కలెక్టరేట్ల పనులు దాదాపు పూర్తయ్యాయి. దీంతో పరిపాలనను ఇక్కడ నుంచి ప్రారంభించేందుకు కెసిఆర్ లాంచనంగా ఆయా రోజులలో శ్రీకారం చుట్టనున్నారు..



### మత్స్యకారులకు చిక్కిన 26 కిలోల చేప..

తెలంగాణ చెరువులు జల పుష్పాలతో కలకలలాడు తున్నాయి. ఏ ఊరి చెరువులో చూసిన నిండుగా చేపల పంట దర్శన మిస్తోంది. వేటకు వెళ్లిన మత్స్య కారులకు తరచూ బారీ చేపలు చిక్కటంతో జాలర్ల పంట పండు తోంది. (మిగతా 2లో..)

## ఓఆర్ఆర్ టోల్ స్కాం..ఢిల్లీ లిక్కర్ స్కాం కంటే పెద్దది

### రూ. లక్ష కోట్ల ఆస్తిని 7 వేల కోట్లకు కట్టబెట్టారు




హైదరాబాద్ : ఓఆర్ఆర్ టోల్ స్కాం..ఢిల్లీ లిక్కర్ స్కాం కంటే పెద్దది రూ. లక్ష కోట్ల ఆస్తిని 7 వేల కోట్లకు కట్టబెట్టారు.ఓఆర్ఆర్ టోల్ టెండర్ పై పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశాడు. ఢిల్లీ లిక్కర్ స్కాం కంటే ఓఆర్ఆర్ టోల్ స్కాం వెయ్యి రెట్లు పెద్దదని ఆరోపించాడు. ఢిల్లీ లిక్కర్ స్కాం తరహాలోనే ఓఆర్ఆర్ టోల్ స్కాం జరిగిందన్నారు. రూ. లక్ష కోట్ల ఆస్తిని కేవలం రూ.7 వేల కోట్లకు కట్టబెట్టారని విమర్శించారు. ఈ ఓఆర్ఆర్ టోల్ స్కామ్లో సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ పాత్రదారులు కాగా.. మాజీ సీఎస్ సోమేష్ కుమార్, ఐఏఎస్ అర్విందద్ కుమార్ సూత్రదారులని ధ్వజమెత్తారు. (మిగతా 2లో..)

## యూట్యూబ్‌లో 'స్టోరీస్' ఫీచర్ నిలిపివేత..!




వీడియో షేరింగ్ ఫ్లాట్ ఫామ్ యూట్యూబ్ సంచలన నిర్ణయం తీసుకుంది. జూన్ 26 నుంచి యూట్యూబ్ స్టోరీస్ ఫీచర్‌ను నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. యూ ట్యూబ్ షార్ట్స్, కమ్యూనిటీ పోస్ట్, లైవ్ వీడియాలు వంటి ఇతర ఫీచర్లపై దృష్టి పెట్టాలన్న ఉద్దేశంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకుంది. ఈజీ అప్‌డేట్ షేరింగ్, సంభాషణల ప్రారంభం, కంటెంట్ ప్రచారం వంటి వాటికి ప్రత్యామ్నాయంగా కమ్యూనిటీ పోస్ట్‌లను ప్రోత్సహించాలని యూట్యూబ్ భావిస్తోంది. ఇందుకు యూట్యూబ్ షార్ట్స్, కమ్యూనిటీ పోస్ట్, లైవ్ వీడియాలు బెస్ట్ అని అనుకుంటోంది. ఎందుకంటే స్టోరీస్ ఫీచర్ తో పోలిస్తే యూట్యూబ్ షార్ట్స్, కమ్యూనిటీ పోస్ట్, లైవ్ వీడియాలు.. ఎక్కువ వ్యూయర్ షిప్ తో పాటు.. కామెంట్‌లు, లైక్‌లు వస్తాయి. ఇవి యూజర్లకు ఎక్కువ కనెక్ట్ అవుతాయి. సోషల్ మీడియా దిగ్గజాలైన ఇన్ స్టాగ్రామ్, ఫేస్ బుక్ వంటి ఇతర ప్లాట్ ఫారమ్ లలో స్టోరీస్ ఫీచర్ అట్టర్ ఫ్లాప్ అయింది. ఇన్ స్టాగ్రామ్, ఫేస్ బుక్ లు స్టోరీస్ ఫీచర్?ను పరిచయం చేశాయి. మొదట్లో ఆదరణ భాగానే లభించింది. కానీ క్రమంగా వీటి పట్ల యూజర్లు ఇంట్రస్ట్ చూపలేదు. దీంతో పాటు.. 2021లో ట్విట్టర్ ఫ్లీట్స్ వంటి ఫీచర్ ను అందుబాటులోకి తెచ్చింది. దీంతో యూజర్ల చూపు స్టోరీస్ ఫీచర్ నుంచి ట్విట్టర్ ఫ్లీట్స్ వైపు మళ్లింది. చివరకు ఫేస్ బుక్, ఇన్ స్టా గ్రామ్ స్టోరీస్ ఫీచర్ ను నిలిపివేశాయి. (మిగతా 2లో..)

### ఒక్క నీటిపారుదల ప్రాజెక్టు అయినా జాతీయ హోదా ఇవ్వాలి : మంత్రి కేటీఆర్



హైదరాబాద్ : తెలంగాణలో ఒక్క నీటిపారుదల ప్రాజెక్టుకు అయినా జాతీయ ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ ట్వీట్ చేశారు. ఒకప్పుడు ఎండిపోయిన ప్రాంతంగా ఉన్న తెలంగాణ నేడు భారతదేశపు ధాన్యాగారంగా మారుతోందని, దేశాభివృద్ధికి దోహదపడే రాష్టాన్ని కేంద్ర ప్రభుత్వం గుర్తించాలని కేటీఆర్ కోరారు. దీని కోసం కనీసం ఒక్క నీటిపారుదల ప్రాజెక్టుకు అయినా జాతీయ హొదా ఇవ్వాలని శుక్రవారం ట్విట్టర్ ద్వారా విజ్ఞప్తి చేశారు. గతంలోనూ జాతీయ హొదా గురించి కేంద్రాన్ని ఆడిగామని, అయితే ఇంత వరకు స్పందించలేదని, మరో సారి అడుగుతున్నామని, తెలంగాణ ప్రాజెక్టుకు జాతీయ హొదా ఇవ్వాలని ఆయన కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

మాస్టర్ కీ TV
Jai B Bhoomi News Channel Limited
CIN NO: U74999TG2018PLC128263
మాస్టర్ కి టీవీ ఛానల్ లో డైరెక్టర్స్ ని ఈ క్రింది విభాగాల నుంచి తీసుకొనబడును
1. ప్రతి కులం నుంచి ఒకర్ని లేక అంతకు మించిన ఎక్కువ నాయకులను తీసుకొనబడును.
2. ఒక్కొక్క డిపార్ట్ మెంట్ నుంచి ఒకర్ని లేక అంతకు మించిన ఎక్కువ నాయకులను తీసుకొనబడును.
3. సమస్యల గురించి పోరాడే ఒక్కొక్క సోషల్ విభాగం నుంచి ఒకర్ని లేక అంతకు మించిన ఎక్కువ నాయకులను తీసుకొనబడును.
4. మైనార్టీస్, ముస్లిం, క్రిస్టియన్, బుద్దిస్ట్ మొదలగు వారి నుంచి ఒకర్ని లేక అంతకు మించిన ఎక్కువ నాయకులను తీసుకొనబడును.
5. అభ్యుదయ వాదుల నుంచి ఒకర్ని లేక అంతకు మించిన ఎక్కువ నాయకులను తీసుకొనబడును.
6. ఒక్కొక్క పార్లమెంట్ నుంచి లేక జిల్లా నుంచి ఒక్కొక్క స్టాఫ్ రిపోర్టర్ ని తీసుకొనబడును.
7. మహిళలు & N.G.O ల నుండి ఒకర్ని లేక అంతకు మించిన ఎక్కువ నాయకులను తీసుకొనబడును.
8. యూత్ సంఘాల నాయకులను ఒక్కరు లేక అంతకుమించి ఎక్కువ నాయకులను తీసుకొనబడును.
9. కార్మిక సంఘాల నాయకులను ఒక్కరు లేక అంతకుమించి నాయకులను తీసుకొనబడును.
ఇంకా మీకు తెలిసిన విభాగాలను తెలియపరచగలరు
డాక్టర్ కె.శివ భాగ్యారావు బహుజన్, IRS-vrs
చైర్మన్ మాస్టర్‌కీ టీవీ ఛానల్
(జై బి భూమి న్యూస్ ఛానల్ లిమిటెడ్)

## జూన్ 8,9,10 తేదిలలో ఫిష్ ఫుడ్ ఫెస్టివల్

మంచిర్యాల బ్యూరో, నిర్మల్, మే 26, ప్రజాపాలన: నిర్మల్ జిల్లా కేంద్రంలో జూన్ 8,9,10 తేదిలలో రాష్ట్ర ప్రభుత్వం మత్స్యశాఖ ద్వారా పట్టణం లో ఫిష్ ఫుడ్ ఫెస్టివల్ చేప ఉత్పత్తుల ఆహార మేళ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా చేపల పులుసు చేపల ఫ్రై తో పాటు వివిధ రకాల చేపల వంటకాలు రవ్వ ఫిష్ పకోడి ఫిష్ బిర్యాని ఫిష్ సింగర్ ఫిష్ కట్లెట్స్ ప్రాన్స్ పకోడి ప్రాన్స్ పలావ్ జిల్లా వాసులకు అందుబాటులో తెచ్చే విధంగా ఇరవై ఫిష్ స్టాల్లను ఏర్పాటు చేస్తాం అని అన్నారు. ఇప్పటికే ఇట్టి వంటకాల మీద జిల్లాలోని 20 మంది మహిళలకు హైదరాబాద్ నితం ఇన్స్టిట్యూట్ నందు శిక్షణ పొందారని అన్నారు. జిల్లాలో పుష్కలంగా నీటివనరులు జలాశయాలు వుండి వేలాది మంది మత్స్యకారులు ఉపాధి పొందుతున్నారని అన్నీ నీటి వనరులు పుష్కలమైన వర్షాల వల్ల జలకళ వుట్టి పడుతూ సంవత్సరమంత నీటితో నిండి సంపద పెరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వం ఉచిత చేప పిల్లలు సబ్సిడి పై చేపల చెరువుల నిర్మాణం సబ్సిడీ వాహనాలు శీతలీకరణ పెట్టెలు మార్కెట్ సౌకర్యాలు కల్పించడం మత్స్యకారుల వలన జీవనోపాది పెరుగుతుందని నిజామాబాద్ జిల్లాలో 648 చెరువులు వుండి 143 పురుష మత్స్యకారుల సంఘాలు 71 మహిళా మత్స్యకార సంఘాలు మొత్తం 14000 మత్స్యకారులు చేపలు అమ్ముకోవడం ద్వారా ఉపాది పొందుతున్నారని అన్నారు మత్స్యశాఖ స్టాళ్లలో వెటర్నరీశాఖ డైరీ డెవలప్మెంట్ వారి స్టాళ్లను కూడా ప్రదర్శన లో ఉంటాయి. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జూన్ 8,9,10 వ తేది లలో జిల్లా కేంద్రం లో జరిగే ఫిష్ ఫుడ్ ఫెస్టివల్ స్టాల్లు ఏర్పాటు చేయుచున్నందున చేపల రొయ్యల వంటకాలలో శిక్షణ పొందిన ఔత్సాహికమైన వారు స్టాళ్లను ఏర్పర్చుటకు 5 రోజుల వ్యవధి లో దరఖాస్తులు చేసుకోవాలి సూచించారు. పూర్తి వివరాలకు జిల్లా మత్స్యశాఖధికారి ఫోను నెంబర్ 9440814754 సంప్రదించాలని వారికి స్టాళ్లను ప్రాదాన్యత పరంగా కేటాయించడం జరుగుతుందని అన్నారు.

## శంకరపట్నంలో బిజెపి మండల కార్యవర్గ సమావేశం



శంకరపట్నం మే 26 ప్రజాపాలన రిపోర్టర్:శంకరపట్నం మండల కేంద్రంలో శుక్రవారం బిజెపి మండల అధ్యక్షుడు ఏనుగుల అనిల్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మానకొండూరు నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ రంగు భాస్కర చారి హాజరై బూత్ స్వశక్తి కరణ్ పై సమీక్ష నిర్వహించారు. గడిచిన తొమ్మిది సంవత్సరాలలో ప్రధాని నరేంద్ర మోడీ పాలనను గుర్తుచేస్తూ, మోడీ సిద్ధాంతాన్ని గడప గడపకు తీసుకువెళ్ళేల ఈనెల 30 నుండి జూన్ 30 వరకు జరిగే మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి మండల నాయకులతో చర్చించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను గ్రామాలకు తీసుకువెళ్లాలని, అలాగే పార్టీ భవిష్యత్ కార్యాచరణ పై సుదీర్ఘంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మాడ వెంకట్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు జంగా జైపాల్ బిజెపి సీనియర్ నాయకులు పలకల రాజిరెడ్డి, దండు కొమురయ్య, మండల ప్రధాన కార్యదర్శులు ఎలక పెల్లి సంపత్, దాసరపు నరేందర్, మండల ఉపాధ్యక్షులు పెసర అర్జున్, సుధా గోని శ్రీనివాస్, మండల కార్యదర్శి వడ్లకొండ రాజేందర్, యువ మోర్చా అధ్యక్షులు బొడిగె నరేష్, ఎస్సీ మోర్చా అధ్యక్షులు కనకం సాగర్, ఎస్టి మోర్చా అధ్యక్షులు సారయ్య, మహిళా మోర్చా అధ్యక్షురాలు వడాల వెంకటలక్ష్మి, ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి సంపత్ ఇంద్రసేనారెడ్డి, శివారెడ్డి, సాయి ప్రకాష్, అఖిల్, బూత్ అధ్యక్షులు కుమార్, అర్జున్, సంపత్, శ్రీనివాస్ రాములు, తుమ్మరాజు, మల్లేష్, భాస్కర్ రెడ్డి, వీరయ్య, రవి వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శంకరపట్నం తాసిల్దార్ కార్యాలయంలో ఈఆర్ఓ సమావేశం

శంకరపట్నం మే 26 ప్రజాపాలన రిపోర్టర్:శంకరపట్నం మండల



కేంద్రంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం మానకొండూరు ఈఆర్ఓ జెడ్పి సీఈవో వివిధ రాజకీయ పార్టీల మండల అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రానున్నా ఎన్నికల నిర్వహన సమయత్తంలో బాగంగా ఓటర్ నమోదు, సవరణలపై పోలింగ్ బూతుల నిర్వహణలో ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని వివిధ పార్టీల నాయకులకు సూచించారు. ఓటర్ నమోదు ప్రక్రియలో ఏవైనా సమస్యలు ఉంటే వాటిని వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ రాజకీయ పార్టీల అధ్యక్షులు నియోజకవర్గంలోని అన్ని మండలాల రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## చిల్కానగర్లో రోడ్లు డ్రైనేజీ వ్యవస్థ, బస్తీ దవాఖాన దుస్థితి అధ్వానంగా ఉంది: ఆర్ఎల్ఆర్



మేడిపల్లి, మే26 (ప్రజాపాలన ప్రతినిధి):చిల్కానగర్ డివిజన్లో రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, బస్తీ దవాఖాన దుస్థితి అధ్వానంగా తయారైందని కాంగ్రెస్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి ధ్వజమెత్తారు. బస్తీ దవాఖానను వెంటనే ఆ స్థలం నుంచి మార్చి ప్రజల సౌకర్యార్థం చిల్కానగర్ బొడ్రాయి వద్దగల మహిళా భవన్లోకి మార్చాలని డిమాండ్ చేస్తూ నిరసన ప్రదర్శన కార్యక్రమాన్ని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి,టిపిసిసి సభ్యులు మేకల శివారెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిలకానగర్లో గల బస్తీ దావకాన కొండపైన ఉన్నందున ప్రజలు మరి ముఖ్యంగా వృద్ధులు బస్తీ దవఖానకు చేరుకోలేని పరిస్థితిలో ఉన్నందున వెంటనే చిల్కానగర్ బొడ్రాయి వద్దగల మహిళా భవన్ లోకి తరలించాలని లేనియెడల పెద్ద ఎత్తున డిపిఓ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం చేపడతామని తెలియజేశారు. మరిముఖ్యంగా ఈ బస్తీ దవఖానాలో నెలలు దాటినా ఇంకా ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్టు బస్తీ దవఖానాలో మందుల కొరత మరియు కనీస నీటి వసతి కూడా లేని పరిస్థితి ఉందని రాగిడి లక్ష్మారెడ్డి దృష్టికి వైద్య సిబ్బంది తీసుకురావడం జరిగింది. దేశంలోనే పైలెట్ ప్రాజెక్టు అని చెప్పుకుంటున్న కేసీఆర్,కేటీఆర్ ఇంత అధ్వానంగా బస్తీ దవాఖాన తయారవుతుంటే ఎందుకు పట్టించుకోవట్లేదు అని రాగిడి లక్ష్మారెడ్డి ఈ ప్రభుత్వాన్ని ప్రశ్నించడం జరిగింది. అలాగే చిల్కానగర్ డివిజన్లో అధ్వానంగా మారిన రోడ్లు మరియు డ్రైనేజీ వ్యవస్థ పట్ల తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేసిన రాగిడి లక్ష్మారెడ్డి. చిలకానగర్ డివిజన్ అభివృద్ధి పట్ల స్థానిక ఎమ్మెల్యే మరియు కార్పొరేటర్ జిహెచ్ఎంసి అధికారులు మొద్దు నిద్రలో ఉన్నారని రానున్నది వర్షాకాలం కాబట్టి రోడ్లు మరియు డ్రైనేజీ వ్యవస్థని వెంటనే మెరుగుపరచాలని లేనియెడల కార్పొరేటర్ ను మరియు ఎమ్మెల్యేను అడుగడుగునా అడ్డుకుంటామని రాగిడి లక్ష్మారెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దాసరి కృష్ణ, బూర్గుల రమేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మాజీ కౌన్సిలర్ రాజ్యలక్ష్మి, బొల్లం లక్ష్మణ్, పలకల నరసింహారెడ్డి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వంజరి సంతోష్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా యూత్ కాంగ్రెస్ సెక్రెటరీ సాయిబాబా, ఎమ్స్ చైర్మన్ షబ్బీర్ అలీ, భాను గౌడ్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఎన్ ఎస్ యు ఐ జనరల్ సెక్రెటరీ వినయ్, ఉప్పల్ ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ నరేష్, శ్రావణ్ కుమార్, పవన్ కుమార్ రెడ్డి, నిమ్మ సురేందర్ రెడ్డి మధుసూదన్ రెడ్డి, అమరేందర్, మహేష్, మల్ రెడ్డి అశోక్ రెడ్డి బుచ్చిరెడ్డి, రాహుల్ గౌడ్, మల్లేష్ యాదవ్, చందు యాదవ్, ఉప్పల్ డివిజన్ మైనార్టీ చైర్మన్ గజ్జల రాజు, ఉప్పల్ నియోజకవర్గం మైనార్టీస్ బి బ్లాక్ వైస్ చైర్మన్ జహీరుద్దీన్, ఆమీర్, నాగ, వెంకటేష్, ఆకాష్, నవీన్, ఉమేష్, శ్రీను, పవన్, అజయ్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణభవన ప్రారంభానికి వేలాదిగా బ్రాహ్మణులు తరలిరండి: గట్టు శ్రీనివాసాచార్యులు



మేడిపల్లి, మే26 (ప్రజాపాలన ప్రతినిధి) ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు చేతుల మీదుగా ఈ నెల 31వ తేదీ గోపనపల్లిలో ఉదయం 11 గంటలకు ప్రారంభించబడే బ్రాహ్మణ భవనానికై యావత్తు బ్రాహ్మణ సంఘాలు, అర్చక ఉద్యోగులు వేలాదిగా తరలి రావాలని భారతీయ భాగ్యనగర అర్చక పురోహిత సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు గట్టు శ్రీనివాసాచార్యులు విజ్ఞప్తి చేశారు. అర్చక ఉద్యోగులకై దేవాదాయశాఖ విధులు నిర్వహిస్తున్న అందరికీ కూడా 577 జీ.వో. ప్రకారం 5625 మందికి 2017 సెప్టెంబర్ లో విడుదల చేస్తూ రెగ్యులరైజ్ చేయబడిన సంగతి మనకందరికి కూడా విధితమే, మన కుటుంబాల్లో వెలుగు నింపడమే కాకుండా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఎప్పుడో అర్చక వెల్ఫేర్ ట్రస్ట్ బోర్డు ఏర్పరచడం జరిగిందని, వెల్ఫేర్ బోర్డు కాన్స్టిట్యూట్ చేసి పలు సంక్షేమ కార్యక్రమాల తీర్మానాలు చేయబడినవి. పుట్టుకలతో మొదలుకొని మనము దేహం వదిలే వరకు అన్ని రకాల స్కీమ్స్ ఉదాహరణకి ఉపనయనానికి, పెళ్లిళ్లకి, పిల్లల చదువులకి, గృహ నిర్మాణాలకి, రిటైర్మెంట్ బెని ఫిట్ గ్రాడ్యుటి, దేవాదాయ శాఖ ఉద్యోగి దురదృష్టవశాత్తు చనిపోతే స్మశాన ఖర్చులు, ఎక్స్గ్రేషియా ఇలాంటి ఎన్నో స్కీమ్స్ వెల్ఫేర్ బోర్డు వలన ఈరోజు పొందుటకు అర్హులైనము ధూప దీప నైవేద్యాలకి 6000 వరకు కూడా పెంపుదల చేయడము. అంతేకాక గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో కూడా ధూప దీప నైవేద్యాలకు నోచుకుని ఆలయాలను కూడా జీ.వో. విడుదల చేయడం, యాదాద్రి, కొండగట్టు ఇలాంటి పుణ్యక్షేత్రాలు ఎన్నో పునరుద్ధరించడం వంటి ధార్మిక కార్యక్రమాలు చేపట్టిన మొట్టమొదటి వ్యక్తి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నిజమైన హిందూ వాది, నిఖాసైనా హిందూ వాది అని భావిస్తాం మనం. మనం అంతేకాదు భారతదేశం ఏ ఇతర రాష్ట్రాల్లో కూడా అర్చక ఉద్యోగులకి ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా జీతభత్యాలు లేవనీ, తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే పొందుతున్నామని దృష్టిలో ఉంచి గతంలో జీ.వో. విడుదల చేసిన రోజున ప్రగతి భవన్ కై ఎలా తరలి వచ్చారో అదే మాదిరిగా మనమంతా కృతజ్ఞతలు చాటుకోవడానికి రావాలని గట్టు శ్రీనివాసాచార్యులు విజ్ఞప్తి చేశారు.

## ప్రజా గర్జన ను విజయవంతం చేద్దాం




మంచిర్యాల టౌన్, మే 26, ప్రజాపాలన: జూన్ 4న కొత్తగూడెంలో జరిగే ప్రజా గర్జన ను విజయవంతం చేయాలని కోరుతూ మందమర్రి ప్రజా గర్జన పోస్టర్లను విడుదల చేసిన సి పి ఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్. సి పి ఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు సలెంద్ర సత్యనారయణ జిల్లా కార్యవర్గ సభ్యుడు బీమ నాధుని సుదర్శనం లు మాట్లాడుతూ జూన్ 4 ఉదయం 8 గంటలకు మంచిర్యాల రైల్వే స్టేషన్ నుండి సిపిఐ ఆధ్వర్యంలో ప్రత్యేక రైలు ఏర్పాటు చేయడం జరిగిందని కొత్తగూడెంలో నిర్వహించే ఈ ప్రజా గర్జన సభ దేశంలోని మతతత్వ రాజకీయాలని ఓడించడం కోసం దేశంలో మతాల మధ్య కులాల మధ్య చిచ్చు రేపుతున్న ఆర్ఎస్ఎస్ బిజెపి దొంగ రాజకీయాలకు స్వస్తి పలకాలని సిపిఐ ప్రజల్ని కోరుతుందని అన్నారు. దేశంలో ప్రజలకు పూర్తిగా అబద్ధపు విష ప్రచారాన్ని నింపుతూ దేశభక్తి అంటే 75 సంవత్సరాల స్వాతంత్ర వజ్రోత్సవాల సందర్భంగా బిల్కిస్ భానో కుటుంబ సభ్యులను హత్య అత్యాచారం చేసిన 15 మంది నిందితుల్ని క్షమాభిక్ష పేరుతో వదిలేయడమేనా బి జె పి దేశభక్తి ప్రభుత్వ రంగంలో ఉన్న రైల్వే రంగాన్ని ఆదాని రైల్వే చేయడమేనా దేశభక్తి విమానయానం నేవి బొగ్గు బ్లాక్ లను ప్రైవేటు వ్యక్తులకు ఇవ్వడం నవరత్న కంపెనీలను ప్రైవేటు వాళ్లకు అప్పజెప్పడమేనా దేశభక్తి రైతులకు రుణమాఫీలు చేయకుండా కార్పొరేట్ సంస్థలకు లక్షల కోట్లు మాఫీ చేయడమే నా దేశభక్తి అని ప్రశ్నించారు. ఈ అబద్ధపు గొబెల్స్ ప్రచారం తో దేశాన్ని ఏలుతున్న బిజెపి దొంగ రాజకీయాల్ని ప్రజల్లో క్షేత్రస్థాయిలో ప్రచారం చేయడానికి బిజెపి అధికారంలోకి రాకుండా అడ్డుకట్ట వేసేందుకు ఈ ప్రజా గర్జన తోడ్పడుతుందని అన్నారు.రాష్ట్రంలో అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ఉద్యమ సమయంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని సింగరేణి కాంట్రాక్టీకరణ రద్దుచేసి పర్మినెంట్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఇప్పుడు ఉన్నటువంటి కాంట్రాక్టు కార్మికులకు ఐ పవర్ కమిటీ వేతనాలు ఇవ్వాలని మన బొగ్గు బ్లాక్ లు మన సింగరేణికే దక్కాలని డిమాండ్ చేస్తూ ప్రజా గర్జనను విజయవంతం చేయాలని అన్ని వర్గాల ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం సి పి ఐ పట్టణ కార్యదర్శి కామెర దుర్గారాజు బండారి రాజేశం జెట్టి మల్లయ్య వెల్ది ప్రభాకర్ ఆంటోనీ దినేష్ మనోహర్ గడ్డం సంతోష్ బొడ్డు పెల్లి కుమార్ రేగుంట స్వామి ఓం నారాయణ వేముల జనార్దన్ ఎం డి రసూల్ రాయబారపు జనార్ధన్ ఎలిగేటి వజ్ర తదితరులు పాల్గొన్నారు.

# ఆరు జిల్లాల్లోనే... పోడు పట్టాలెక్కువ

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వ రిపోర్ట్ ప్రకారం హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి, జనగామ, కరీంనగర్, సిద్దిపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అసలు పోడు భూములే సాగు కావట్లేదు.

**లెక్క మారింది!**

పోడు భూములకు హక్కు పట్టాల కోసం 4.14 లక్షల మంది నుంచి 12.14 లక్షల ఎకరాలకు దరఖాస్తులు వచ్చాయి. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో 11.50 లక్షల ఎకరాలకు పోడు పట్టాలు ఇస్తామని సీఎం కేసీఆర్ ప్రకటించారు. అయితే, ఇప్పుడు ఏకంగా దాదాపు 7.44 లక్షల ఎకరాలకు కోత పడింది. వాస్తవానికి అటవీ హక్కుల చట్టం–2006 ప్రకారం.. 2005 డిసెంబర్ కంటే ముందు అటవీ భూములను సాగు చేసుకుంటున్న గిరిజనులకు భూమిపై హక్కు కల్పిస్తూ పత్రాలు ఇవ్వాలి. ఇక, గిరిజనేతరులైతే మూడు తరాల వారి ఆక్రమణలో భూమి ఉన్నట్లు ఆధారాలు చూపించాలి. అంటే 2005కు ముందు 75 ఏండ్లుగా (మూడు తరాలు) సాగు చేసుకుంటున్నోళ్లు అర్హులుగా ఉంటారు. అయితే నాన్ ట్రైబల్స్కు సంబంధించి నిరూపించుకునేందుకు ఎలాంటి ఆధారాలు లేవు. దీంతో ఏపీ ప్రభుత్వం మాదిరి ఈ విషయంపై కేంద్రానికి వివరాలు పంపి, వారికి కూడా ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు ఇచ్చే దానిపై అనుమతి కోరాలి. అయితే, తమ చేతిలో ఏం లేదని, అంతా కేంద్రంపై నెపం నెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్న ఆరోపణలు వస్తున్నాయి.

# ఓఆర్ఆర్ టోల్ స్కాం.. ఢిల్లీ లిక్కర్ స్కాం కంటే పెద్దది

(మొదటి పేజీ తరువాయి)

**అక్రమంగా కట్టబెట్టారు..**

హైదరాబాద్ అవుటర్ రింగ్ రోడ్డు టీఓటీ టెండర్లు .కనీస ధర ప్రకటించకుండా పిలిచారని..ఇది నిబంధనలకు విరుద్ధమని రేవంత్ రెడ్డి అన్నారు. HMDA మాస్టర్ ప్లాన్ అనుసరించి ఏ టెండరు పిలవాలన్నా 2031 లోపే పిలవాలన్నారు. కానీ ఓఆర్ఆర్ టెండరును 30 ఏండ్లకు కట్టబెట్టారని ఆరోపించారు. దేశంలో ఎక్కడైనా 15, 20 ఏళ్లకు టెండర్లు పిలుస్తొంటారని..కానీ తెలంగాణ ప్రభుత్వం లక్ష కోట్ల విలువైన ఓఆర్ఆర్ ను 30 ఏళ్ల లీజుకు రాసిచ్చేసిందన్నారు. తద్వారా ఓఆర్ఆర్ ను అమ్మేస్తోందని విమర్శించారు.

**ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదు..**

ఓఆర్ఆర్ టీఓటీ టెండర్ల ఒప్పందం 2023 ఏప్రిల్ 27న చేసుకున్నారని.., టెండర్లు ఆమోదించి మే 26వ తేదీకి 30 రోజులు పూర్తయ్యాయని రేవంత్ రెడ్డి వెల్లడించారు. అయితే రూ.7,300 కోట్లలో 25 శాతం అంటే రూ.1800 కోట్లు ప్రభుత్వానికి IRB సంస్థ చెల్లించాల్సి ఉందని రేవంత్ రెడ్డి వివరించారు. కానీ ఇప్పటి వరకు IRB సంస్థ ప్రభుత్వానికి ఒక్క రూపాయి కూడా చెల్లించలేదన్నారు. ఈ 30 రోజుల నిబంధనపై ఐఏఎస్ అర్వింద్ కుమార్ చెబుతారని రేవంత్ నిలదీశారు. దీన్ని బట్టి ఒప్పందాన్ని ఉల్లంఘించారన్నది స్పష్టంగా తెలుస్తోందన్నారు. కానీ ప్రభుత్వం మాత్రం దీనిపై స్పందించడం లేదని..నిబంధనలను ఉల్లంఘించిన సంస్థపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో చెప్పాలని డిమాండ్ చేశారు. టెండరు నిబంధనలు మార్చి ఉంటే ఆ విషయాన్ని అయినా చెప్పాలని నిలదీశారు.

**లిక్కర్ స్కాం కంటే పెద్దది..**

ఢిల్లీ లిక్కర్ పాలసీ మొదట్లో కఠిన నిబంధనలతో రూపొందించారని..అయితే కల్వకుంట్ల కవిత, ఇతర సౌత్ లీడర్ల పాలసీలో మార్పులు చేసి వందల కోట్లు దోచుకున్నారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. లిక్కర్ పాలసీని తమకు అనుకూలంగా మార్చుకునే ప్రయత్నంలో సీఎం కేజ్రీవాల్కు రూ.100 కోట్ల ముడుపులు ఇచ్చారన్న ఆరోపణలపై ఎమ్మెల్సీ కవిత సీబీఐ విచారణ ఎదుర్కొంటున్నారని చెప్పారు. అయితే ఓఆర్ఆర్ టెండర్ల విషయం లక్ష కోట్లకు సంబంధించినదని.. అంత విలువైన ఆస్తిని కేవలం రూ.7,300 కోట్లకు అమ్ముకున్నారని ఆరోపించారు. దీంతో పోలిస్తే ఢిల్లీ లిక్కర్ స్కాం చాలా చిన్నదని రేవంత్ పేర్కొన్నారు. అయితే ఇంత బహిరంగంగానే దోపిడీ జరుగుతుంటే బీజేపీ నేతలు ఏంచేస్తున్నారని ప్రశ్నించారు. తెలంగాణలో ఇంత పెద్ద స్కాం జరుగుతుంటే కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఎందుకు మౌనంగా ఉన్నారని....ఈడీ, సీబీఐ దాడులు ఎందుకు నిర్వహించడంలేదు అని నిలదీశారు.

## మత్స్యకారులకు చిక్కిన 26 కిలోల చేప..

(మొదటి పేజీ తరువాయి)

గతంలో నిజామాబాద్ జిల్లా అలీసాగర్ జలాశయానికి చేపల వేటకు వెళ్లిన మత్స్యకా రులకు భారీ చేప చిక్కింది. 30 కిలోల బరువున్న బొచ్చ చేప వలకు చిక్కడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. సాధారణంగా చెరువులో ఐదు నుంచి పది కిలోల వరకు బరువు ఉన్న చేపలు పెరుగుతాయి. కానీ 30 కిలోల చేప దొరకడంతో వారు సంతోషానికి అవధులు లేకుండా పోయింది. అయితే, తాజాగా అలాంటిదే మరో మత్స్యకారుడి వలలో భారీ చేప చిక్కింది. ఈ సారి జాలరి వలలో 26 కిలోల చేప చిక్కింది.నిజామాబాద్ జిల్లా డొంకేశ్వర్ మండలంలోని అన్నారం ఎస్సారెస్పీ బ్యాక్ వాటర్లో మత్స్యకారుడికి 26 కిలోల భారీ చేప చిక్కింది.

## యూట్యూబ్లో 'స్టోరీస్' ఫీచర్ నిలిపివేత..!

(మొదటి పేజీ తరువాయి)

ఇప్పుడు ఇదే బాటలో యూట్యూబ్లో పయనిస్తోంది. వినియోగదారులకు మరింత ఇంటరాక్టివ్, ఆకర్షణీయమైన అనుభవాన్ని అందించాలనే లక్ష్యంతో ఏడాది పొడవునా కొత్త ఫీచర్లతో షార్ట్లు, కమ్యూనిటీ పోస్ట్లను మెరుగుపరచడం కొనసాగిస్తామని యూట్యూబ్ చెబుతోంది. యూట్యూబ్ లో రీల్స్ పేరుతో 2017లో ఈ స్టోరీ ఫీచర్ ను యూట్యూబ్ పరిచయం చేసింది. 10,000 కంటే ఎక్కువ మంది సబ్స్క్రైబర్లను కలిగి ఉన్న స్టోరీస్ ఫీచర్ వినియోగదారులకు అందుబాటులో ఉంది. వారు ఇన్ స్టా స్టోరీస్ మాదిరిగానే ఈ ఫీచర్ ని ఉపయోగించవచ్చు, ఇవి 7 రోజుల వరకు వీక్షించగలిగే చిన్న వీడియోలను షేర్ చేయడానికి ఈ ఫీచర్ ను తీసుకొచ్చింది.

## అభివృద్ధి పనులతో గ్రామాలను సమస్యలు లేనివిధంగా తీర్చిదిద్దుదాం: జడ్పీటిసి పట్నం అవినాష్ రెడ్డి



ప్రజా పాలన ప్రతినిధి షాబాద్ :అభివృద్ధి పనులను చేపట్టి మండలంలోని అన్ని గ్రామాలను సమస్యలు లేని విధంగా తీర్చిదిద్దుదామని జెడ్పిటిసి పట్నం అవినాష్ రెడ్డి అన్నారు. సీఎం కేసీఆర్ ప్రత్యేక నిధుల నుండి మండలానికి మంజూరైన రూ. 2 కోట్ల నిధులకు సంబంధించి ప్రొసీడింగ్లను ఆయన క్యాంపు కార్యాలయంలో సర్పంచులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్ను లేనివిధంగా షాబాద్ మండలానికి కోట్లాది నిధులు వరదలా వచ్చాయని, ఫలితంగా అంతర్గత మురుగు కాలువలు, సిసి రోడ్లు, మంచి నీటి సదుపాయాలు, చెరువుల మరమత్తులు తదితరాలు చేశామని వెల్లడించారు. గ్రామాలలో సమస్యలను ప్రత్యేక పర్యటన ద్వారా, ఎంఎల్ఏ యాదయ్య శుభోదయం కార్యక్రమాల ద్వార తెలుసుకొని నిధులను అందిస్తున్నామన్నారు. సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ నక్క శ్రీనివాస్ గౌడ్, సర్పంచ్ లు పడాల నర్సింహా రెడ్డి, కుమ్మరి దర్శన్, ఏశాల చంద్రశేఖర్, శేఖర్ రెడ్డి, నాయకులు మల్లికార్జున్ గౌడ్, నర్సిములు,మునీర్, గోపాల్,రామచంద్రా రెడ్డి, దేవేందర్ రెడ్డి, యాదవరెడ్డి, యాదయ్య, సహకార సంఘం వైస్ చైర్మెన్ మద్దూర్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర అవతరణ ఉత్సవాలు సందర్భంగా ప్రజావాణి రద్దు తెలిపిన కలెక్టర్



ఇబ్రహింపట్నం మే తేది 26 ప్రజాపాలన ప్రతినిధి :రాష్ట్రావతరణ దశాబ్ధి ఉత్సవాల సన్నాహక ఏర్పాట్లు చేస్తున్నందున ఈ నెల 29వ తేది సోమవారం నాడు జరగాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ హరీష్ తెలిపారు. తిరిగి వచ్చే సోమవారం నుండి ప్రజా సమస్యల పరిష్కారానికి వేదికైన ప్రజావాణి కార్యక్రమం యధాతథంగా కొనసాగించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. జిల్లా ప్రజలు ఈ విషయాన్ని గమనించి జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కలెక్టర్ కోరారు.

## శంకరపట్నంలో వివిధ కార్యక్రమాల్లో పాల్గొననున్న ఎమ్మెల్యే



శంకరపట్నం మే 26 ప్రజాపాలన రిపోర్టర్:శంకరపట్నం మండలంలో శనివారం వివిధ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పాల్గొననున్నట్లు శంకరపట్నం మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు గంటా మైపాల్ తెలియజేశారు. శనివారం ఉదయం కాచపూర్ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం భవన నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొని, అనంతరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించే తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల సన్నహక సమావేశంలో పాల్గొంటారని మైపాల్ తెలియజేశారు.

## అంబల్పూర్ గ్రామాన్ని సందర్శించిన జడ్పీ సీఈవో




శంకరపట్నం మే 26 ప్రజాపాలన రిపోర్టర్: శంకరపట్నం మండలం అంబల్పూర్ గ్రామంలో శుక్రవారం జిల్లా పరిషత్ సీఈవో ప్రియాంక మొబైల్ యాప్ ఇన్స్పెక్షన్స్ లో భాగంగా అంబల్పూర్ గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలోని సెగ్రిగేషన్ షెడ్, మొక్కల పెంపక కేంద్రం, డ్రైనేజీ వ్యవస్థ, రోడ్డు సౌకర్యాలు, ఎవెన్యూ ప్లాంటేషన్ లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ఎంపీడీవో కాజా బషీరుద్దీన్, గ్రామపంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

## మానకొండూరులో దశాబ్ది ఉత్సవాల సన్నాహక సమావేశం



మానకొండూరు మే 26ప్రజాపాలన రిపోర్టర్:మానకొండూర్ నియోజకవర్గ కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సన్నాహక సమావేశంలో ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, సుడా చైర్మన్ జి వి రామకృష్ణారావు పాల్గొని దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో వీరితోపాటు ఎంపిపి ముద్దసాని సులోచన-శ్రీనివాస్ రెడ్డి, జెడ్పిటిసి తాళ్లపల్లి శేఖర్ గౌడ్, రైతు బంధు సమితి మండల అధ్యక్షులు రామంచ గోపాల్ రెడ్డి, ఎం.పి.డి.ఓ దివ్యదర్శన్ రావు, ఎం.ఆర్. ఓ లక్ష్మారెడ్డి, మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఎంపీ రవిచంద్రను సత్కరించిన జర్నలిస్టులు



సోదరులకు కృతజ్ఞతలు:రవిచంద్ర రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను టీయుడబ్ల్యూజే (టీజేఎఫ్) ఖమ్మం జిల్లా కమిటీ ఘనంగా సన్మానించింది. రాజ్యసభకు ఎన్నికై సంవత్సర కాలాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్న రవిచంద్రకు ఖమ్మం జిల్లా కమిటీ ఆత్మీయ సత్కారం చేసింది. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన జర్నలిస్టులు రవిచంద్ర మూడు దశాబ్దాలుగా పేదలకు, సమాజానికి చేసిన సేవలు,అందించిన సాయాలను గుర్తు చేశారు. రాజకీయాలలో ఇంకా రాణించి మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని , సాయం అర్ధించిన ప్రతి కుటుంబానికి రవిచంద్ర అండగా ఉండాలని టీజేఎఫ్ ఆకాంక్షించింది. ప్రజల దీవెనలు, ముఖ్యమంత్రి కేసీఆర్ అండతో మరిన్ని పదవులు చేపట్టాలని జర్నలిస్ట్ నాయకులు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు మాట్లాడుతూ, గ్రామీణ స్థాయి జర్నలిస్టుల నుంచి పత్రికలు,టీవీ ఛానళ్ల అధిపతులు,యజమానుల వరకు అందరితోనూ తనకు అనుబంధం ఉందని,అంతా తనకు సమానమేనన్నారు. రాజకీయాల్లో పదవులు హోదాలు వస్తుంటాయి, పోతుంటాయి. అభినందన సభలు, సన్మానాలు వద్దని వారించినా కూడా.. పట్టుబట్టి ఒప్పించి ఇంత పెద్ద ఎత్తున సన్మానించినందుకు రుణపడి ఉంటానన్నారు. ఎవరికి ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని , ఎలాంటి సాయం కావాల్సి వచ్చినా తన ఇంటి తలుపు తట్టాలని భరోసానిచ్చారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అండ తో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ , జిల్లా ప్రజా ప్రతినిధులందరి చొరవ, కృషితో ఖమ్మం జిల్లా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు వచ్చాయని,త్వరలో సొంత ఇల్లు కట్టుకొని ఆనందంగా జీవించాలని ఎంపీ వద్దిరాజు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే (టీజేఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆది నారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి , ఐజేయు జాతీయ కార్యవర్గ సభ్యులు వెన్నబోయిన సాంబశివరావు, జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్ , టెంజూ జిల్లా అధ్యక్షులు రామకృష్ణ , కార్యదర్శి శెట్టి రజినీకాంత్, సీనియర్ జర్నలిస్టులు విజేత, అమరవరపు కోటేశ్వరరావు , గుద్దేటి రమేష్, కొరకొప్పుల రాంబాబు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి పలువురు మున్నూరుకాపు ప్రముఖులు, రవిచంద్ర అనుచరులు, అభిమానులు హాజరయ్యారు.

మధిర ఖమ్మం మే 26 ప్రజా పాలన ప్రతినిధి ఖమ్మంలోని ఎంపీ గాయత్రి రవిచంద్రన ఘనంగా సన్మానించిన జర్నలిస్ట సోదరులురాజ్యసభ సభ్యుడిగా సంవత్సర కాలాన్ని పూర్తి చేసుకున్న రవిచంద్రలిఘనంగా సన్మానించిన టియుడబ్ల్యూజే (టీజేఎఫ్) ఖమ్మం జిల్లా కమిటీపదవులు ముఖ్యం కాదు మీ అందరి కుటుంబ సభ్యుడిగా నన్ను ఆదరించినందుకు కృతజ్ఞతలు: ఎంపీ రవిచంద్రఎవరికి ఏ కష్టం వచ్చినా నా తలుపు తట్టండి ఎల్లవేళలా అందుబాటులో ఉంటా:ఎంపీ రవిచంద్ర అభినందనలు , సన్మానాలు, హంగు, ఆర్భాటాలు వద్దని చెప్పా..!! అయినా అభిమానంతో నన్ను అక్కున చేర్చుకున్న జర్నలిస్ట్

## మిల్లర్ల దోపిడీ కారణంగా నిలిచి పోయిన వడ్లు కొనుగోలు



ఇబ్రహింపట్నం మే తేది 26 ప్రజాపాలన ప్రతినిధి: తరుగు లేకుండా వడ్లు కొనుగోలు చేయాలని. దగ్గర లో ఉన్న రైస్ మిల్లులను అలాట్మెంట్ చేయాలి . కొనుగోలు కేంద్రాలలో వర్షం వస్తే వడ్లు తడవకుండా తగిన ఏర్పాట్లు చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటి అభ్యులు పి అంజయ్య డిమాండ్ నంది వనపర్తి లో %ఐజమీా% వారు ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పరిశీలన చేయడం జరిగింది ఈ సందర్భంగా పిపిఎం పార్టీ జిల్లా నాయకులు పి అంజయ్య మాట్లాడుతూ యాచారం మండలం లో వున్నా 4 వడ్లు కొను గోలు కేద్రలకు. రైస్ మిల్లు అలాట్మెంట్1.షాద్ నగర్ లో 1.లక్ష్మి రైస్ ఇండస్ట్రీస్. మొగిలి గడ్డ. 2. మణికంఠ ఇండస్ట్రీస్. షాద్ నగర్.3. శ్రీలక్ష్మి మెడ్రాన్ రైస్ మిల్.ఏదులపల్లి.4. శ్రీ రాఘవేంద్ర రైస్ ఇండస్ట్రీస్. చింతపల్లి ఇక్కడికి.అప్ అండ్ డౌన్ 150 నుండి 200 కిలో మీటర్లు .ఆమనగల్ శ్రీ లక్ష్మీ వెంకట సాయి. .కనకదుర్గ.3 శ్రీ రామాంజనేయ రైస్ ఇండస్ట్రీస్ 3. శ్రీ లక్ష్మీ వెంకట సాయి ఈ రైస్ మిల్లు ఏర్పాటు చేయడం జరిగింది. అప్ అండ్ డౌన్ 100 కిలో మీటర్లు.ఐతుంది అరుగలం కష్ట పడి పండించిన రైతులకు కొనుగోలు కేంద్రాలల్లో తరుగు పేరుతో క్వింటాలకు 4%ఎస్త్ర% లు తగ్గిస్తున్నారు దీనివల రైతులకు నష్టం జరుగుతుందికేంద్ర నిర్వాహకుల దగ్గర మిల్లర్లుక్వింటాలుకు 6%ఎస్త్ర% ల తరుగు తీస్తున్నారు ఎండిన వడ్లకు కూడా అంతే తీస్తున్నారు ఇంక పొట్టు. తాలు. ఉంటే ఎక్కువ తరుగు తీస్తున్నారు అట్లా అయితేనే తేవాలని మిల్లర్లు ఆడర్ వేయడంతో వడ్లను కేంద్ర నిర్వాహకులు ఆపడం వలన వడ్లు కుప్పలు కుప్పలు పడి వున్నవి దీని వలన రైతులు ఏమి చేయాలనో అర్థం కావడం లేదు తరుగు పేరుతో మిల్లర్లు దోపిడీ చేస్తూన్నారు. వడ్లు కళ్ళల్లో వున్నవి ఏప్పుడు వర్షం వస్తాదో నని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఒక్కొక్క రైస్ మిల్లుకు 25 50 75 100 టన్నులు మాత్రమే కేటాయించడం వలన ఇబ్బంది కరంగా ఉంది కాబట్టి ఒక్కో రైస్ మిల్లుకు 100 టన్నులు పెంచాలిఒక్కొక్క లారీ కాలి కావడానికి వారం రోజులు పడుతుంది లోడ్ తో లారీవారం రోజులు ఉండవలసిన వస్తుంది దీని వలన లారీలు రావడం లేదు. ఒకపక్క కొనుగోలు కేంద్రాల నుండి వడ్లు పోక పోవడం వలన జాగలేక రైతుల పొలాల్లో వడ్ల రాసులు అట్లనే వున్నవి కాబట్టి ప్రభుత్వానికి రైతుల పట్ల ఏం చిత్తశుద్ధి ఉన్న తరుగు లేకుండా వడ్లు కొనుగోలు చేయాలి. దూర ప్రాంతాల్లో ఉన్న రైస్ మిల్లు కాకుండా . దగ్గర్లో ఉన్న రైస్ మిల్లుకు అలాట్మెంట్ చేయాలని . కొనుగోలు కేంద్రాలలో వర్షం వస్తే తడవకుండా ప్రభుత్వం తగినఏర్పాట్లు చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాము ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ శాఖ కార్య దర్శి ఎం జంగయ్య రైతులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమంలో దేవుని గూడా గ్రామ పంచాయతీని సందర్శించిన శేషాద్రి



జన్నారం, మే 26, ప్రజాపాలన: స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని దేవుని గూడా గ్రామ పంచాయతీనీ, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేషాద్రి సందర్శించారు. శుక్రవారం మండలంలోని దేవుని గూడా గ్రామపంచాయతీని, ఉత్తమ గ్రామపంచాయతీ గా తీర్చిదిద్దడానికి తీసుకోవలసిన జాగ్రత్తలు, తగు సూచనలు సర్పంచ్ గుర్రం శిరీష రెడ్డి వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో నిర్వహించే తడి చెత్త పొడి చెత్త నిర్వహణన, వృధా నీటిని అరికట్టే కమ్యూనిటీ సోక్ పిట్లను, శానిటేషన్ పై అవగాహన కలిగించే వాల్ పెయింటింగ్స్ ను ఏర్పాటు చేసినందుకు గ్రామపంచాయతీ సర్పంచ్ అభినందించారు. గ్రామపంచాయతీ పరిధి పాఠశాలలో మధ్యాహ్న భోజనానికి వంటకు ఉపయోగపడే గోబర్ గ్యాస్ ఉత్పత్తి చేయుటకు స్థల సేకరణ చేయాలని సూచించారు. ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించి గ్రామపంచాయతీలో స్టీల్ బ్యాంకు ను ఏర్పాటు చేసినందుకు అభినందనలు తెలియజేశారు. గ్రామంలో ఉన్నటువంటి ప్లాస్టిక్ సెగ్రికేషన్ షెడ్ నుండి రీసైకిల్ చేసే ప్రాంతానికి తరలించి గ్రామపంచాయతీ ఆదాయ అభివృద్ధికి ఏర్పాటు చేసుకోవాలని తెలియజేశారు. కంపోస్ట్ షెడ్ నుండి ఉత్పత్తి అయ్యే సేంద్రియ ఎరువును గ్రామంలో ఉన్న రైతులకు లేదా ఇతరులకు అవగాహన కల్పించి సేంద్రియ ఎరువు ద్వారా ఆదాయాన్ని సమకూర్చుకోవాలని తెలియజేశారు. రాష్ట్రస్థాయి బృందం కూడా గ్రామపంచాయతీ ని సందర్శించడం జరుగుతోందని, ఆదర్శ గ్రామ పంచాయతీగా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అరుణ రాణి, ఎంపీవో రమేష్, ఏపీవో రవీందర్, ఈసి, పంచాయతీ సెక్రటరీ, గ్రామస్తులు. పాల్గొన్నారు.

## గుడిసెలు వేసుకున్న వారికి ఇండ్లకు ప్రభుత్వం పట్టాలు ఇవ్వాలి



మంచిర్యాల టౌన్, మే 26, ప్రజాపాలన: మంచిర్యాల జిల్లా చెన్నూరు మండలం బావురావుపేట గ్రామ శివారులోని సర్వే నెంబర్ 8 లో ఉన్న ప్రభుత్వ అసైన్మెంట్ భూమిలో నీరు పేదలు చేస్తున్న భూ పోరాట కేంద్రాన్ని శుక్రవారం రోజున సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య, సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్. వీరయ్య లు సందర్శించారు. వీరికి భూ పోరాటం చేస్తున్న మహిళలు పెద్ద ఎత్తున బతుకమ్మలు ఆట పాటలతో కళాకారులు వేష ధరణాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ అసైన్మెంట్ భూమిలో ఇండ్లు లేని, భూమి లేని నిరుపేద మహిళలు గత నెల రోజుల నుండి ఇండ్ల స్థలాలా కోసం పోరాటం చేస్తుంటే ప్రభుత్వం ప్రజా ప్రతినిధులు ఒక వైపు పోరాటం చేస్తున్న మహిళలను బెదిరించిన కూడా పోరాటం ఆప లేదని రాష్ట్రంలో ఇప్పటికే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో చాలా ప్రాంతాలలో భూ పోరాటాలు జరుగుతున్నాయని అన్నారు. ప్రభుత్వం హామీల మేరకు పోరాటం చేస్తున్న మహిళలకు ప్రభుత్వం అండగా నిలబడాలి భూ పోరాట మహిళలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఇండ్ల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.5 లక్షలు కేంద్ర ప్రభుత్వం రూ.10 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి భూ పోరాటం చేస్తున్న పేదలకు ఇంటి పట్టాలు ఇవ్వాలి లేని యెడల ఈ భూ పోరాటాన్ని రాష్ట్ర ఉద్యమంగా మారుస్తాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి సంకె రవి దాసరి రాజేశ్వరి గోమాస ప్రకాష్ గోమాస అశోక్ చందు అబ్బోజు రమణ దుంపల రంజిత్ కుమార్ రవి కోటపల్లి మండలం సిపిఎం కార్యదర్శి అవిజ్ మరన్న చెంద్రన్న దాగం శ్రీకాంత్ అనిల్ అభినవ్, సత్యనారాయణ మణి రేణుక ఉమ రాణి ప్రసన్న పవన సుధా సమ్మక్క నవీన్ సరిత లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
సంపాదకీయం
శనివారం 27, మే 2023

# అయ్యవార్ల ఆకలి కేకల లెక్కలేవీ?

మా గ్రామం కోమటిపల్లి, పాత వరంగల్ జిల్లా, ఇప్పటి మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలంలోనిది. ఇదొక బ్రాహ్మణ అగ్రహారం. దాదాపుగా 20 బ్రాహ్మణ కుటుంబాలు ఉండేవి. అన్నీ గౌరవప్రదమైన కుటుంబాలు. అటు వ్యవసాయంలోనూ, ఇటు విద్యలోనూ ముందుండేవి. బ్రాహ్మణ కుటుంబాల మహిళలు విస్తరాకులు కుట్టి ఓ రాజుగారికి పంపించేవారని చిన్నప్పుడు కథలుగా చెబుతుంటే విన్నాను. ఎందుకు పంపించేవారో తెలియదు కానీ, కాయకష్టానికి వెనుకాడేవారు కాదని అర్థమయింది. మా అయ్యవార్లు 'చిటికెల పందిరి', 'రంగవల్లి' వంటి సినిమాలు తీశారని చెబితే విన్నాం. 'అన్నమయ్య', 'మంజునాథ' సినిమాల కథా రచయిత జె.కె. భారవి మా ఊరి అయ్యవారే. కన్నడలోనూ చాలా హిట్ సినిమాలకు కథలు అందించారు. ఆళ్వందార్ అనాథ్ అయ్యగారు మా ఊర్లో శ్రీ రామానుజ సంస్కృత పాఠశాల నిర్వహించేవారు. (ఆయన కాలం చేయడంతో గత ఏడాదే పాఠశాలను కూడా మూసివేశారు.) ఇందులో బ్రాహ్మణేతరులకూ ప్రవేశం ఉండేది. ఊర్లో సర్కారు బడి ఉన్నప్పటికీ నన్ను మా నానమ్మ ఇక్కడే చేర్పించారు. అయిదో తరగతి వరకు ఇక్కడే చదువుకున్నాను. నాకు వేదవ్యాస లక్ష్మీ అమ్మగారు అక్షరాలు నేర్పించారు. మా పాఠశాల కూడా వారి ఇంట్లోనే నడిచేది. ప్రస్తుతం లక్ష్మమ్మ గారి ఆర్థిక, ఆరోగ్య పరిస్థితి బాగాలేదు అని తెలిసింది. గ్రామస్థులంతా బాగున్నా అయ్యవార్లు మాత్రం ఎక్కడెక్కడో ఉంటున్నారు.బ్రాహ్మణ కుటుంబాలన్నింటికీ భూములు ఉండేవి, వ్యవసాయం చేపించేవారు, చేసేవారు. కారణాలు తెలియవు కానీ వాటిని అమ్మేసి ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయారు. ఆ భూములను కూడా బయటవారికి కాకుండా తమ వద్ద పని చేసిన వారికే విక్రయించారు. ఆ కూలీలు ఇప్పుడు రైతులుగా మారారు. ప్రభుత్వం ఇస్తున్న పథకాలతో గతంలోకన్నా అభివృద్ధి చెందారు. కానీ అయ్యవార్ల పరిస్థితే బాగా లేదు. చాలామంది హైదరాబాద్ నగరానికి వచ్చి ఉంటున్నారు. కొందరు పౌరోహిత్యం చేస్తుండగా, మరికొందరు ఇతరత్రా పనులు చేసుకుంటూ కాలం గడుపుతున్నారు.దీనిపై మిత్రులతో చర్చిస్తున్నప్పుడు ఒక్క కోమటిపల్లి అయ్యవార్లే కాదు, మొత్తం బ్రాహ్మణ సమాజం పరిస్థితే అలా ఉందని తెలిసింది. ఉన్నత విద్యావంతులు, అవకాశాలు ఉన్నవారు కొంతవరకు బాగా బతుకుతున్నా మిగిలిన వారి పరిస్థితి దారుణంగా ఉన్నది. కొందరు కులం పేరు దాచిపెట్టి చిన్నచిన్న పనుల్లో చేరుతున్నారు. కొన్ని పనుల్లో బ్రాహ్మణులను నియమించుకోవడం బాగోదన్న ఉద్దేశంతో కొందరు పనులు ఇవ్వడానికి ఇష్టపడకపోవటమే దీనికి కారణం. వెజిటేరియన్ క్యాటరింగులు నడిపేది, అందులో పనిచేసేవాళ్లు కూడా చాలావరకు అయ్యవార్లే. చిక్కడపల్లి వేంకటేశ్వరస్వామి వీధిలో ఎంతోమంది అయ్యవార్లు పొద్దున్నే ఆరు గంటలకు వచ్చి ఏదైనా పూజ, తద్దినం కార్యక్రమాలు (రోజువారి కూలీ) దొరుకుతాయని ఎదురుచూస్తూ దీనంగా కూర్చుంటారు. యువకులకు వివాహం కావడం కూడా సమస్యగా ఉందంటున్నారు.సామాజికంగా ఉన్నత వర్గానికి చెందిన వారి పరిస్థితి ఇలా ఉన్నప్పుడు పరిష్కారం ఏమిటి? ఏదైనా చేయాలంటే ఇలాంటి వారు ఎంత మంది ఉన్నారో తొలుత లెక్క తేలాలి కనుక కులగణన జరపాల్సిన అవసరం ఉంది. బ్రాహ్మణులు అందరూ వేదపండితులు, పురోహితులే కారు. అందరూ వేద పండితులు కాలేరు కూడా. కొన్ని శాఖల వారికే ఈ అర్హత ఉంటుంది. మిగిలినవారు వివిధ వృత్తుల్లో ఉంటారు. వారి తాజా పరిస్థితి ఏమిటి, వారి అభివృద్ధికి ఏమి జరగాలో నిర్ణయించాలంటే బ్రాహ్మణులలోని శాఖల వారీగా సమాచారం ఉండాలి. వారి ప్రస్తుత సామాజిక పరిస్థితిపై సూక్ష్మస్థాయిలో సమగ్ర సర్వే జరపాల్సిన అవసరం ఉంది. ఇలాంటి సర్వే జరిపితే కుల గణన చేసినట్టవుతుందని, అది రాజ్యాంగానికి విరుద్ధమన్న వాదనలు ఉన్నప్పటికీ అది సరికాదు. బ్రాహ్మణుల సంఖ్య ఎంత అని తేల్చడం ఈ సర్వే లక్ష్యం కాదు. వారిలో ఆకలి కడుపులు ఎన్ని ఉన్నాయని తెలుసుకోవడమే ఉద్దేశం. కొన్ని కులాలు కొన్ని పార్టీలకు ఓటు బ్యాంకులు అన్న అభిప్రాయం కూడా సరైనది కాదు. ఓటు అన్నది వ్యక్తిగత హక్కు. భార్యాభర్తల్లోనే ఎవరికి వారు నచ్చిన పార్టీకి ఓటు వేసుకోవచ్చు. అలాంటిది ఒక సామాజిక వర్గం మొత్తం ఒక పార్టీకి ఓటు వేస్తుందని ఆశించడం భ్రమే. ఓటు బ్యాంకులు తయారవుతాయన్న ఉద్దేశంతోనే కులగణనను వ్యతిరేకిస్తున్నారు. నిజానికి కులగణన లక్ష్యం ఆ సామాజిక వర్గంలోని పేదల ఆకలి కడుపుల సంఖ్యను నిర్ధారించటం. ఒక ఆర్థిక సమస్యను రాజకీయ కోణంలో చూస్తున్నందుల్లనే సమస్య తలెత్తుతోంది. పోనీ రాజకీయ కోణంలోనూ పరిశీలిద్దాం. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ బ్రాహ్మిణ్-బనియా పార్టీగా పేరుపొందింది. అయితే ఈ వర్గాల పేదల సమస్యలను తెలుసుకునే ప్రయత్నమేదీ ఆ పార్టీ చేయలేదు. పెద్ద నోట్ల రద్దు, జీఎస్టీ అమలు సమయంలో ఎదురైన ఇబ్బందుల విషయంలో బీజేపీ సామాన్య వ్యాపారులతో సమావేశమైన సందర్భమే లేదు. కనీసం తెలంగాణలో ఈ దిశగా ఒక్క ప్రయత్నమూ జరగలేదు. నిధులు సమకూర్చే వ్యాపారులనే పట్టించుకోకపోతే ఇక బ్రాహ్మణుల సమస్యలను అడిగినదెక్కడ?తెలంగాణలో ముఖ్యమంత్రి కేసీఆర్ గుడులను నిధుల రూపంలో ఆదుకుంటున్నారు. ధూప దీప నైవేద్యాల కోసం పూజారులను ఎంతో ఆదుకుంటున్నారు. ఆ సామాజిక వర్గం కోసం ఒక కార్పొరేషన్ పెట్టి వారి ఆర్థిక సామాజిక అభివృద్ధి కోసం తోడ్పడుతున్నారు. అదేవిధంగా ఒక భవనాన్ని కూడా నిర్మించి ఇచ్చారు. ఈ భవనమే తదుపరి కార్యాచరణకు వేదికగా ఉండాలి. బ్రాహ్మణుల ఆర్థిక స్థితిగతులు, అవసరాలపై సమగ్ర సర్వేకు ఇక్కడే బీజం పడాలి. ఉపకులాలు/శాఖల వారీ సమాచారం సేకరించాలి. ఇక్కడ విశ్వబ్రాహ్మణుల విషయంలో ఉపకులాల సర్వే అవసరాన్ని ప్రస్తావించాల్సి ఉంటుంది. వడ్రంగులు, స్వర్ణకారులు ఒకే సామాజిక వర్గం వారయినా ఎవరి సమస్యలు వారివి. ఎవరి అవసరాలు వారివి. అదేవిధంగా బ్రాహ్మణ శాఖల అవసరాలు కూడా అదే విధంగా ఉన్నాయేమో పరిశీలించాలి. కులగణన వివరాలు సేకరించే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు లేదని అంటున్నారు. కానీ ఆయా సామాజిక వర్గాలకు మాత్రం ఉంటుంది. ప్రభుత్వం తగిన నిధులు సమకూర్చితే ఆయా వర్గాలే సర్వే చేసుకునే అవకాశం ఉంది. ఈ విషయంలో మేధావులైన బ్రాహ్మణులు మార్గం చూపితే ఆ వర్గంతో పాటు, మొత్తం సమాజానికి కూడా మేలు కలుగుతుంది.ఆర్థిక స్థితిగతులు తెలుసుకునేందుకు వీలుగా కులగణనపై కేంద్ర ప్రభుత్వమే చొరవ తీసుకోవాలి. బిహార్‌లో ఇలాంటి ప్రయత్నం జరిగినా చట్టపరంగా ఆటంకాలు ఎదురవుతున్నాయి. అందుకే కేంద్రమే చొరవ తీసుకోవాల్సి ఉంటుంది. ప్రస్తుతం జనాభా లెక్కలు సేకరిస్తున్నా అవి వారి ఆర్థిక పరిస్థితిని పూర్తిగా వెల్లడించడం లేదు. జనాభాలో విద్యావంతులు ఎందరు, యువకులు ఎందరు, మహిళల సంఖ్య ఎంత ఇవన్నీ మార్కెట్ అవసరాలకు ఉపయోగపడుతున్నాయే తప్ప ప్రజల ఆకలి తీర్చడానికి కాదు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల లెక్కలు ఏదో రూపంలో లభ్యమవుతున్నా అగ్రవర్ణాల పేదల గురించి ఎలాంటి వివరాలూ అందుబాటులో ఉండడం లేదు. దీనిపై కేంద్రంపై ఒత్తిడి తెచ్చే బాధ్యత ఆయా వర్గాలపైనా ఉంది.బ్రాహ్మణుల స్థితిగతులు ఏమిటి, వారి అభివృద్ధికి ఏమి జరగాలన్నది తెలియాలంటే సూక్ష్మ స్థాయిలో సమగ్ర సర్వే జరగాలి. ఇలాంటి సర్వే జరిపితే కుల గణన చేసినట్టవుతుందని, అది రాజ్యాంగానికి విరుద్ధమన్న వాదనలు ఉన్నప్పటికీ సరికాదు. బ్రాహ్మణుల సంఖ్య ఎంత అని తేల్చడం కాక, ఆకలి కడుపులు ఎన్నో తెలుసుకోవడమే సర్వే ముఖ్య ఉద్దేశం.

### జాతీయస్థాయిలో...

# ఐక్యత సాధ్యమేనా ?

## మతోన్మాద అవకాశవాద పార్టీలను అణచడానికి ఐక్య ఉద్యమాలు ఆవశ్యం

పార్లమెంట్ నూతన భవన ప్రారంభానికి ప్రతిపక్షాల నిరసన ప్రకటన పైన సంతకాలు చేయము అని తెలుగుదేశం, వైఎసార్సీపీ జనసేన పార్టీల వారు మోడీ పైన బీజేపీ పైనతమ విశ్వాసాన్ని మరొక సారి నిరూపించుకున్నారు. పార్లమెంట్ లో బిజెపి ప్రవేశపెట్టిన అన్ని ప్రజా వ్యతిరేక బిల్లులకు తెలుగుదేశం పార్టీ , వైఎసార్సీపి, టిఆర్ఎస్ పార్టీలు మద్దతు ఇచ్చాయి. ఈ మధ్యనే మోడీ అభివృద్ధి నమూనా ఎంతగానో నచ్చిందని తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు భవిష్యత్తులో బీజేపీ తోనే దోస్తీ అని సెలవిచ్చారు. ఇక జనసేన బీజేపీ కలసి పనిచేస్తున్న విషయం అందరికీ తెలిసిందే. ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా ఇవ్వం, రైల్వే జోన్ లేదు, బ్యాక్వర్డ్ రీజియన్ డెవలప్మెంట్ ఊసే లేదు, పోలవరం ప్రాజెక్టుకు నిధులు విడుదల కాలేదు, ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేట్ పరం చేసినా, రోజు రోజుకీ నిరుద్యోగం పెరుగుతున్న, పథకాల అమలుకు నయా పైసా కేటాయించకున్నా, పన్నులు, జీఎస్టీ రూపంలో వచ్చిన ప్రజా ధనాన్ని కార్పొరేట్ ఎగవేతదారులకు 11.17 లక్షల కోట్లు రైటాఫ్ చేసినా కనీసం ఒక్క పత్రిక ప్రకటన ఇవ్వని తెలుగుదేశం, జనసేన, వైఎస్సార్సీ నాయకులను ఏమనాలి. ఈ మధ్యకాలంలో బిఆర్ఎస్ పార్టీగా రూపాంతరం చెందిన, జాతీయ పార్టీగా అవతారం ఎత్తిన ఆమ్ ఆద్మీ పార్టీ కాంగ్రెస్ ను బలహీన పరచడానికి పనికొస్తున్నాయి తప్ప మతోన్మాద బిజెపి ని నిలువరించడంలో పూర్తిగా విఫలమయ్యాయి. సెక్యులర్, దళిత బహుజన మైనారిటీ ఓట్లలో చీలిక తీసుకువచ్చి ప్రధాన శత్రువుకి పట్టం కడుతున్నారు. కలిసి పోదాం కలుపుకు పోదాం, బహుజనుల ఐక్యత వర్ధిల్లాలి అన్న పార్టీలు కులపరంగా మతపరంగా చీలిపోయాయి. గతంలో లాల్ నీల్ కలయిక అని ఒక ప్రాంట్ ఏర్పాటుచేసి కాంగ్రెస్ గెలిచే సీట్లల్లో ఓట్ల చీలిక చేసి టీఆర్ఎస్ పార్టీకి లబ్ది చేకూర్చే బి టీం తయారు చేశారు. ఆంధ్రాలో ఎవరితో జత కట్టాలో తెలియక కమ్యూనిస్టులు సతమతమవుతున్నారు . మరోవైపు మునుగోడు ఎన్నికల్లో బిఆర్ఎస్ కి మద్దతిచ్చి , వచ్చే ఎన్నికలల్లో ఎవరితో జతకట్టాలని మల్లగుల్లాలు పడుతున్నారు.

. గతంలో ఏమాత్రం సైద్ధాంతిక అవగాహన లేని జనసేన తో అంటకాగి తిరిగారు. జాతీయ నాయకులు మహాసభలకు వచ్చినప్పుడు ఐక్యత గురించి, మతోన్మాద పార్టీల గురించి ఊక దంపుడు ఉపన్యాసాలు ఇస్తుంటారు. రాష్ట్రాలలో వాస్తవ పరిస్థితి తెలియదా ? లేక రాష్ట్ర నాయకులు చెప్పేది గుడ్డిగా నమ్ముతున్నారా. ద్వితీయ శ్రేణి నాయకులను తయారు చేసుకోవడం లో కమ్యూనిస్ట పార్టీలు పూర్తిగా విఫలమయ్యారు. నాయకత్వ లోపం స్పష్టంగా కనబడుతుంది. కుక్క తోక ఆడించాలి కానీ ఈ పరిణామాలన్నీ చూసినప్పుడు తోకే కుక్కను ఆడిస్తున్నట్లు ఉంది. రాజకీయ, సామాజిక వ్యవస్థలు ఎలా రూపాంతరం చెందుతాయో చూపెట్టడానికి మార్క్స్ గతితార్కిక భౌతికవాదం లేదా చారిత్రక భౌతికవాదాన్ని ప్రతిపాదించి, పుట్టుక వంశం ఆధారంగా నడుస్తున్న రాచరిక, కులీన రాజ్యవ్యవస్థ నుండి సామర్థ్యం, పెట్టుబడి ఆధారమైన క్యాపిటలిస్ట్ వ్యవస్థ ఉద్భవించిందనీ, దీని ఆధారంగానే ప్రజాస్వామ్య ప్రభుత్వాలు ఏర్పడుతున్నాయని, దానిలో ఉన్న శ్రమ దోపిడీ, సంపద కేంద్రీకరణ వంటి వైరుధ్యాల వల్ల పెట్టుబడిదారీ వ్యవస్థ పై తిరగబడి శ్రామికులే ఉత్పత్తి సాధనాలు, తద్వారా రాజ్యపాలన చేజిక్కించుకుంటారనీ సూత్రీకరించారు. దోపిడీకి గురైన వారే యజమానులు, పాలకులు అవుతారు కాబట్టి ఇక దోపిడీ ఉండదనీ, దోపిడీ లేనప్పుడు యుద్ధాలు కూడా ఉండవు, ఇవి లేనప్పుడు ఇక ప్రభుత్వం అవసరం ఉండదు. కాబట్టి ప్రభుత్వం క్రమేపీ లేకుండా పోతుంది అని, ప్రభుత్వాల అజమాయిషీ లేని 'అనార్కీ' ఏర్పడుతుందని సూత్రీకరించారు. ప్రతి వ్యవస్థలో అంతర్గత వైరుధ్యాలు దాని నిర్మాణం లో ఉంటాయి. మొదట దాని నిర్మాణంలోని బలాలపై నడిచిన వ్యవస్థను క్రమంగా అందులో వైరుధ్యం పెరిగి పెద్దవై కూలదోస్తాయి. ఇప్పుడు ఇంకో కొత్త వ్యవస్థ పాత దానికంటే మెరుగైన వ్యవస్థ ఏర్పడుతుంది. కాని దానిలో కూడా అంతర్గత వైరుధ్యాలు ఉంటాయి. అవి మళ్ళీ క్రమేణా పెరిగి, ఉన్న వ్యవస్థలోని లోపాలను, వైరుధ్యాలను తొలగించి అంతకంటే ఉత్తమమైన వ్యవస్థను దాని స్థానంలోకి తెస్తుంది.

వైరుధ్యాలకు జవాబు లేదు పరిష్కారం కొత్త వ్యవస్థలో ఉండి ఉత్తమంగా అనిపిస్తుంది కాని ప్రామాణికంగా కాదు. ముందు దానికంటే ఎక్కువ వైరుధ్యాలు, లోపాలు కూడా ఉండవచ్చు. ఇది నిరంతరం, నిర్విరామం, విశ్వజనీనం. మొత్తం ప్రపంచాన్ని మార్చాలంటే మార్క్సిస్ట అవగాహన కావాలి. కానీ, కులవ్యవస్థ ఉన్న భారతదేశంలో మధ్యేమార్గంలో ఒక సామాజిక విప్లవం రావాల్సిన అవసరం ఉంది. ఆ సామాజిక విప్లవానికి ఓటు చాలా అవసరం. మార్క్స్, అంబేడ్కర్ సిద్ధాంతాల పునాది మీద దీనిని నిర్మించటానికి కమ్యూనిస్టలు ప్రయత్నించాలి. భారత కుల వ్యవస్థపై కమ్యూనిస్టు పార్టీలకు ఒక స్పష్టమైన అవగాహన చాలాకాలంగా రాలేదు. కులం ఒక ఉపరితలం మాత్రమే అనుకున్నారు. ఆర్థిక పునాది మారిపోతే, అన్నీ మారిపోతాయనుకున్నారు. భారతదేశంలో కుల వ్యవస్థ పోవాలని భక్తి యుగం నుంచి పోరాటాలు జరిగాయి.కులం అన్నది క్లాస్ అండ్ కాస్ట్ రెండూ కలగలసినది అని అంబేడ్కర్ స్పష్టంగా చెప్పారు. కులం అనేది ఉపరితలం మాత్రమే కాదు. దేశ పునాదిలో కూడా ఉందని కమ్యూనిస్టులు అర్థం చేసుకున్నపుడు ఎవరి సిద్ధాంతాలను తీసుకోవాలి? ఆర్థిక పునాదిగా ఉన్న ఒక్క మార్క్స్ మాత్రమే దేశానికి సరిపోతాడా? కులం, వర్గం రెండూ పోవాలని జమిలి ఉద్యమాలు జరగాలని అనేకమంది ఉద్యమాలు చేశారు. బీసీ జనగణన చేయడానికి ప్రధాన పార్టీలు ముందుకు రావడం లేదు. కులం పేరుతో వివక్షకు గురైన వర్గాల వారికి సమ ప్రాతినిధ్యం దక్కించడం కోసమే రిజర్వేషన్ల వ్యవస్థ" అని,రాజ్యాంగంలోని ఆర్టికల్ 15(4) %ఉ% 16(4) లలో స్పష్టంగా పేర్కొనబడింది. ఆర్థిక ప్రాతిపదికన ఇవ్వాల్సినవి సంక్షేమ పథకాలు మాత్రమేనని, ఆర్థిక ప్రాతిపదికన రిజర్వేషన్లు ఈబీసీ వర్గాలకు ఎక్కడ నుండి వచ్చింది. రిజర్వేషన్స్ కు ప్రాతిపదిక కులం (సామాజిక వెనుకబాటు) మాత్రమే, కేంద్రంలో బీజేపీ ఉన్నప్పటి నుంచి అంతా తారుమారు అవుతుంది. మండల్ కమీషన్ రిపోర్ట్ ప్రకారం ఓబీసీ ల జనాభా 54% , ఎనిమిది శాతం అగ్రవర్ణ పేదలకు పది శాతం రిజర్వేషన్లా? అసలు ఏ లెక్కల ప్రకారం పది శాతం కేటాయించారు అనే

దానిపై చర్చ జరిగినట్లు లేదు. తీర్పు వెలువరించే ముందు ఓసి ల జనాభాను సుప్రీం శాస్త్రీయ లెక్కలు లేవు పరిగణనలోకి తీసుకున్నట్లు లేదు. మరో వైపు సామాజిక సామరస్యాన్ని బలోపేతం చేయడానికి రాజ్యాంగ విలువలు బలోపేతం చేయడానికి, మతోన్మాద పార్టీలను అవకాశవాద పార్టీలను ఎండగట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రజా వ్యతిరేక విధానాల వల్ల ప్రజల బ్రతుకులు చిన్నాభిన్నమైపోయాయి. క్లిష్ట పరిస్థితుల్లో దేశ ప్రజల భద్రతకు భరోసా లేకుండా పోయింది. లౌకిక ప్రజాతంత్ర వాదులు, ప్రజా సంఘాలు, మేధావులు, ఐక్య మిత్రమండలి, భావస్వరూపృత కలిగిన పార్టీలు స్వచ్ఛందంగా భారత్ బచావో పేరుతో, పౌర సంఘాల పేరుతో సభలు సమావేశాలు నిర్వహిస్తున్నారు. . 80 ఏళ్ల క్రితం మహాత్మా గాంధీ నాయకత్వంలో భారత జాతీయ కాంగ్రెస్ క్విట్ ఇండియా ఉద్యమాన్ని ప్రారంభించింది. ఐదేళ్ల తర్వాత ఈ ఉద్యమం భారతదేశానికి స్వాతంత్ర్యానికి దారితీసింది. భారతదేశం అంతటా ఐక్యతా సందేశాన్ని వ్యాప్తి చేయడానికి స్వతంత్ర భారతదేశంలో విపక్ష పార్టీలన్నీ ఏకమై మతోన్మాద అవకాశవాద పార్టీలను అంతమొందించాలి. లౌకిక ప్రజాతంత్ర వాదులు మాత్రమే భారతదేశాన్ని రక్షించగలరు. మతోన్మాద బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లను గద్దె దింపడానికి, అవకాశవాద పార్టీలను ఎండగట్టడానికి రాహుల్ గాంధీ చేసిన భారత్ జోడో యాత్ర ఉపయోగపడింది. ఈ యాత్ర వల్ల రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీకి దేశ రాజకీయాల్లో ప్రభావం చూపవచ్చు కానీ అంతర్గత కుమ్ములాటలు, కేవలం అధికారమే ధ్యేయంగా వ్యవహరిస్తే కష్టం. భావ సారూప్యత కలిగిన పార్టీలు నాయకులు ఐక్య ఉద్యమాలు రూపొందించి మతోన్మాద పార్టీలను, అభివృద్ధికి ప్రతిబంధకంగా విద్వేషాన్ని వెదజల్లే పార్టీలను ఇంటికి పంపాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అలాగే అవకాశవాద పార్టీలను రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిన వారిని ఎండగట్టాలి. మతోన్మాదులను నిలువరించడానికి ఇది సరియైన తరుణంగా భావించి ఐక్య ఉద్యమాలకు బాసటగా నిలవాలి.

**డా. యం. సురేష్ బాబు,**
**అధ్యక్షులు, ప్రజాసైన్స్ వేదిక.**

# ఇది రక్త సమ్మిశ్రిత యుగం

నేల నెర్రలిచ్చి దాహం కోరుతుంది
గుహలో సింహం కూడా
తన తోకను తానే నాకుతుంది
ఆ వేటగాడు గురి చూసి
జింకను కొట్టాడు
కొండలు వాటి అంతట అవే కరిగి
తరుగుతున్నాయి
భూమి ఉడికి ఉడికి
ఏదో చేప ముక్కలా ఏగుతుంది
నిజమే! దేవాలయాలకు
సందు లేదు
ఆ స్వామి దర్శనానికి పోయి
బస్సు కూలి ఎందరో
అసువులు బాశారు
వారు స్వర్గగాములయ్యారని
వారి ఊళ్లో చెప్పుకుంటున్నారు
వివేచన రానురానూ అడుగంటుతుంది
కదా!
నిజమే! అంతరాలు
అందకుండా పోతున్నాయి
అంతర్మథనంలో
మనిషి మార్మికుడవుతున్నాడు
తోడు నిలుపుకోలేక
మోడు వారుతున్నాడు
అభివ్యక్తి శూన్యతను
నలుగుతున్న భావ ఘర్షణగా
చెపుతున్నాడు
స్పష్టతకు అస్పష్టతకు మధ్య
పెనుగులాట
జీవితాన్ని అద్దంలో చూసుకోలేక
దానికి మసి పూసి చూస్తున్నాడు
గుంపు జీవనమంటే
ఆ గిరిజన స్త్రీల పట్టీలకు కట్టిన
గజ్జలు ఒకే మోత మోగినట్లు కాదా!
ఆ డప్పుల నుండి ధ్వనులేరుకుని
నీటి అలల తుంపరలో
చెంపలను తడుపుకుంటున్న
ఆ జవ్వని వనమాతే
ఆమె అడుగుల చప్పుడు లేని చోట
మొక్క మొలవడానికి వెనకాడుతుంది
సుమా!
ఊటీలో మబ్బుల్ని తుంచి
పడవలు కడుతున్న ఆ బుడ్డోడు
మొలతాడుకు కట్టిన గజ్జల మోతకు
పున్నాగ పూలు రాలుతూ
నేలకు సువాసనలను అద్దుతున్నాయి
త్రివేణి సంగమం దగ్గర నిలబడతారు
జాతుల సమ్మిశ్రితాన్ని గుర్తించరు
మానవజాతులన్నీ అగడ్తలు దాటిన
మిశ్రమ రూపాలేగా!
ఆ చామన చాయ పిల్లలో
సౌందర్యం దాగుందని
ఎందరికి తెలుసు?
అందరూ భూమి పుత్రికలే
వాళ్ళు ఎవరో భూమి నేలిన
కులాలమని చెప్పుకుంటున్నారు
శాసనాలు వెదికి చూపిస్తున్నారు
వాళ్ళ అమ్మాయి ఎవరో
రాజవంశ కుమారుడిని వరించింది
అన్నీ రాజవంశాలే అయినప్పుడు
అంతా వర్ణాంతర కథేగా!
చక్రవర్తులకే
మీ పిల్లలను ఇస్తారా?!
మామూలు సేనాధిపతులకు ఇవ్వరా?!
రాజ్యం వీరభోజ్యం కదా!
ఆ కాశ్మీరు లోయలో
వికసిస్తున్న కలువలు
నీటికి సౌగంధ్యాన్ని అద్దుతున్నాయి
ఎందుకు బంగారంలో
రత్నాలు పొదుగుతున్నారు?
రస సమ్మేళమే కాదు
భౌతిక బౌద్ధిక సమ్మేళన రసాయనమే
భౌతిక శాస్త్రం
వీరెవ్వరూ?
శాస్త్ర విదూరులు?!
జీవ శాస్త్రానికి ఎదురు నిలబడి
రక్త స్వచ్ఛతను భాసిస్తున్నారు
అవును! రిస్లే జాతుల చరిత్రను ఒకసారి
చదవండి
ఒక మార్క్స్ -ఒక రస్సెల్ -
ఒక వాల్టేర్ - ఒక రూసో -
ఒక అంబేద్కర్
ప్రపంచ మానవులుగా ఎలా
ఆవిర్భవించారు?!
ఇది రక్త సమ్మిశ్రిత యుగం
ఈ యుగ చైతన్యం ప్రజ్వలిస్తుంది
సమతా జీవన సౌధ నిర్మాణానికి కలసి
రండి.



**డాక్టర్ కత్తి పద్మారావు.**
**పొన్నూరు , 9849741695.**

## దాసరి వజ్రమ్మ భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన బొల్లినేని జగన్నాథం నాయుడు



తొట్టంబేడు మండలం కంచనపల్లి పంచాయతీ శ్రీకృష్ణాపురం గ్రామంలో దాసరి వజ్రమ్మ గారి ఆకస్మిక మృతికి ఆమె భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి అండగా ఉంటామని ఓదార్చారు బొల్లినేని జగన్నాథం నాయుడు ఆయన వెంట అబ్బూరి పుల్లయ్య నాయుడు నంబూరి రమణయ్య నాయుడు కార్తీక్ నాయుడు గౌతమ్ తదితరులు ఉన్నారు.

## నిమ్మ రైతులకు కనీస ధరలు కల్పించాలి..



ఏలూరు ప్రజా పాలన ప్రతినిధి మే 26: ధరల స్థిరీకరణ నిధి పథకం వర్తింపజేసి నిమ్మకాయలకు గిట్టుబాటు ధర కల్పించి నిమ్మ రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ డిమాండ్ చేశారు.ద్వారకాతిరుమల లోని వ్యవసాయ మార్కెట్ యార్డు లోని నిమ్మ కాయల మార్కెట్ ను రైతు సంఘం నాయకులు శుక్రవారం పరిశీలించారు. నిమ్మకాయలకు వస్తున్న ధరలను రైతులను అడిగి రైతు సంఘం నాయకులు తెలుసుకున్నారు. కిలో నిమ్మకాయలకు రూ.10 లు మాత్రమే రావడంతో నష్టపోతున్నామంటూ అబ్బూరి రత్తయ్య అనే నిమ్మ రైతు రైతు సంఘం నాయకులు ముందు వాపోయారు.ఈ సందర్భంగా కె.శ్రీనివాస్ మాట్లాడుతూ కనీస ధరలు రాక నిమ్మ రైతులు నష్టపోతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమని విమర్శించారు. కూలీ ఖర్చులు, రవాణా ఖర్చులు కూడా రాక నిమ్మ రైతులు దిక్కుతోచని స్థితిలో అల్లాడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే జిల్లాలో అనేక చోట్ల నిమ్మ తోటలను రైతులు తొలగించారని చెప్పారు. మార్కెట్ లో ధరలు ఇట్లా కొనసాగితే నిమ్మ రైతులు మరింతగా నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నిమ్మకాయలకు గిట్టుబాటు కల్పించి నిమ్మ రైతులను ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో లిఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కట్టా భాస్కరరావు, ఈడుపుగంటి నాగార్జున, అబ్బూరి రత్తయ్య, అబ్బూరి శ్రీనివాసరావు పలువురు నిమ్మ రైతులు పాల్గొన్నారు.

## పోలీస్ వెల్ఫేర్ డే" కార్యక్రమంలో "40" ఫిర్యాదులను స్వయంగా స్వీకరించిన నగర పోలీస్ కమీషనర్



విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డి.జి.పి. ఉత్తర్వుల మేరకు పోలీస్ సిబ్బంది సంక్షేమందృష్ట్యా పోలీస్ వెల్ఫేర్ డే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా ఈ రోజు ది.26.05.2023వ తేదీన ఎన్.టి.ఆర్ జిల్లా పోలీస్ కమీషనర్ వారి కార్యాలయం నందు "పోలీస్ వెల్ఫేర్ డే" కార్యక్రమాన్ని నగర పోలీస్ కమీషనర్ కాంతి రాణా టాటా, ఐ.పి.ఎస్., నిర్వహించినారు. ఈ పోలీస్ వెల్ఫేర్ డే నందు పోలీస్ సిబ్బంది నుండి బదిలీలు, సర్వీసుకు సంబంధించిన వివిధ సమస్యల పై వచ్చిన 40 ఫిర్యాదులు గురించి వారితో స్వయంగా పోలీస్ కమీషనర్ లిశ్రీ కాంతి రాణా టాటా, ఐ.పి.ఎస్., మాట్లాడి వాటిని సత్వరం పరిష్కరించవలసినదిగా సంబంధిత సిబ్బందికి ఆదేశాలు ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా శుక్రవారం నిర్వహించే పోలీస్ వెల్ఫేర్ డే కార్యక్రమాన్ని సిబ్బంది స్వయంగా తమ సమస్యలను విన్నవించిన వెంటనే వాటిపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, కావున పోలీస్ సంక్షేమం దృష్ట్యా నిర్వహించే ఈ పోలీస్ వెల్ఫేర్ డే కార్యక్రమాన్ని అవసరం ఉన్న పోలీస్ సిబ్బంది ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని నగర పోలీస్ కమీషనర్ తెలియజేశారు.

## తిప్పతీగ సాగుపై రైతులకు అవగాహన



నూజివీడు, మే26, ప్రజాపలనా ప్రతినిధి:నూజివీడు మండలం పల్లెర్లమూడి గ్రామంలో తిప్పతీగపై ఉద్యానశాఖ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు ఉద్యానశాఖ అధికారిని రాజులపూడి హేమ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె రైతులతో మాట్లాడుతూ ఔషధ జాతికి చెందిన తిప్పతీగ సాగు కొరకు ఉద్యాన శాఖ కమిషనర్ శాశ్వత పందిళ్లకు లక్ష రూపాయల రాయితీని అనుమతించారని తెలిపారు. తిప్పతీగలో ఎన్నో రకాల ఔషధ గుణ లక్షణాలు ఉన్నాయని, ప్రభుత్వం అందిస్తున్న రాయితిని రైతులు ఉపయోగించికోవాలని ఆమె కోరారు. ఆసక్తి ఉన్న రైతులు ముందుకు వచ్చి తిప్పతీగ సాగును చేసుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు పరిమి ఏసుదాసు మాట్లాడుతూ తిప్పతీగ యొక్క ఔషధ విలువలను రైతులకు వివరించారు. కార్యక్రమంలో విహెచ్ఏ హర్షియా, రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా మాస్టర్ కీ ఛానల్ డైరెక్టర్ నేరెళ్ల కోటేశ్వరరావు దంపతుల 60 వ వివాహ వార్షికోత్సవ వేడుకలు...







హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి):మాస్టర్ కీ ఛానల్ డైరెక్టర్, ప్రముఖ సామాజిక సేవకులు నేరెళ్ల కోటేశ్వరరావు, సరస్వతి దంపతుల 60 వ వివాహ వార్షికోత్సవ వేడుకలు, మాస్టర్ కీ ఛానల్ కేంద్ర కార్యాలయం లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాస్టర్ కీ ఛానల్ చైర్మన్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు నేరెళ్ల కోటేశ్వరరావుతో కేక్ కట్ చేయించారు తదనంతరం శాలువాతో ఆయన్ని సత్కరించి వారిరువురికి శుభాకాంక్షలు తెలుపుతూ వారి ఆదర్శదాంపత్యాన్ని కొనియాడారు. కోటేశ్వరరావు జీవితాంతం సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అనంతరం వేడుకకు హాజరైన అతిధులు వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డా.వినోద్ కుమార్, ఆరెపల్లి రాజేందర్, పద్మశర్మ, డా.ఓ నాగేశ్వరరావు, ఎన్ కోటేశ్వరుడు, కెన్నిబాబు, రామకృష్ణా, నేరెళ్ల శివసత్యనారాయణ పాల్గొన్నారు



## గత పాలకుల పరిపాలనలో శాపం.. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో ఇంటి పట్టాల మహొత్సవం



ప్రజాపాలన న్యూస్. శ్రీకాళహస్తి ప్రతినిది: శ్రీకాళహస్తి మండలం, ఇనగలురు గ్రామంకు చెందిన 47మంది నిరుపేద కుటుంబాలకు ఇప్పటివరకు సొంత ఇంటి కల నెరవేరలేదు. 2019 ఎన్నికల సమయంలో ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి గారికి ఇనగలురు గ్రామస్తులు శ్రీకాళహస్తిని 30 ఏళ్లుగా పాలించిన తెలుగుదేశం పార్టీ వాళ్లకి ఎన్నోసార్లు మొరపెట్టుకున్న మా సమస్య తీర్చలేదని తెలియజేశారు. సమస్యను విన్న ఎమ్మెల్యే గారు తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత మీ సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఈరోజు పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఇనగలూరు గ్రామస్తుల సొంతింటి కలను నెరవేరుస్తూ ఇంటి పట్టాలకు సంబంధించిన పత్రాలను అక్క చెల్లెమ్మలకు అందజేశారు ఎమ్మెల్యే గారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ, గత పాలకుల నిర్లక్ష్యంతో కొన్ని ఏళ్లగా మా సమస్యను తెలుగుదేశం ప్రభుత్వం వారికి విన్నవించుకున్నా కూడా వారు పట్టించుకోలేదని 2019 ఎన్నికల సమయంలో బియ్యపు మధుసూదన్ రెడ్డి గారికి మా సమస్య విన్నవించుకోవడం జరిగింది. నాడు మాకిచ్చిన మాట ప్రకారం ఈరోజు మా అందరికీ ఇంటి పట్టాలు ఇప్పించడం సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు,ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, ఇనగలూరు గ్రామస్తులకు ఇంటి పట్టాలు ఇవ్వడం చాలా ఆనందంగా ఉందని, త్వరలో అపాచీ కంపెనీ ప్రారంభోత్సవం అవుతుందని అప్పుడు మీరందరూ కూడా లక్షాధికారులు అవుతారని తెలిపారు. మీ అందరికీ ఇట్టి పటాలు రావడానికి ముఖ్య కారణమైన జగనన్నకు ఉండాలని కోరుకుంటున్నాను.ప్రజాసేవ లక్ష్యంగా మన ప్రభుత్వం పని చేస్తుందని, నియోజకవర్గంలో ఎవరికి ఎటువంటి ఇబ్బందులు ఉన్న తన దృష్టికి తీసుకొని వస్తే ఆ సమస్యను పరిష్కరించే విధంగా కార్యాచరణ చేపడతారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగరాజు,%జీ% పాపయ్య%% గోపి,జీ రాధాకృష్ణయ్య,ఎం బాలకృష్ణ,ఏ రామ్ రాఘవేంద్ర,కోవి చంద్రయ్య నాయుడు,వడ్లతాంగల్ బాలాజీ ప్రసాద్ రెడ్డి,మొద్దుమూడి రవి, మునిశేఖర్, మల్లీ మొదలియార్, పోలిగుణ అలాగే తాసిల్దార్ రూప్ చంద్ మరియు అధికారులు పాల్గొన్నారు.

## ఈఎస్ఐ పథకాన్ని బలోపేతం చేయాలి

### సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ సిఐటియు తిరుపతి నగర కమిటీ



ప్రజాపాలన ప్రతినిది శ్రీకాళహస్తి :ఈఎస్ఐ పథకాన్ని బలోపేతం చేయాలి కార్మికులందరినీ ఈఎస్ఐ లో చేర్చాలని తిరుపతి వరదరాజ నగర్ లో ఉన్నటువంటి ఈఎస్ఐ తిరుపతి బ్రాంచ్ ఆఫీస్ ముందు సిఐటియు నగర కమిటీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేసి, అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షుడు జి బాలసుబ్రమణ్యం నగర ప్రధాన కార్యదర్శి కే వేణుగోపాల్ ఇరువురు మాట్లాడుతూ ఈఎస్ఐ ఆసుపత్రుల భవనాలు ఆధునిక పరికరాలు డాక్టర్లు సిబ్బంది మరియు మందుల సమస్యను పరిష్కరించాలని ఎంప్లాయిస్ స్టేట్ ఇన్సూరెన్స్ పథకాన్ని దేశమంతా 2022 కళ్ళ విస్తరించాలని నిర్ణయం తీసుకున్నప్పటికీ అది ఎక్కడ కనపడి పరిస్థితి నెలకొంది. ఈఎస్ఐ ఆసుపత్రుల డాక్టర్లు, పరికరాలు ,సిబ్బంది ,మరియు మందుల లేమితో కూనరిల్లుతున్నాయని. కార్మికుల డబ్బు ?1,10,000 కోట్లు నిధులు ఉన్నప్పటికీ , కేంద్ర ప్రభుత్వం తగిన విధంగా స్కీమును బలోపేతం చేయడానికి సిద్ధపడకుండా. ఈఎస్ఐ పథకాన్ని ప్రైవేటీకరించాలని ప్రయత్నిస్తుందన్నారు. తిరుపతి నగరంలోని ఆసుపత్రి భవనాన్ని ఆధునిక పరికరాలు, సిబ్బంది, మందులు లేక కార్మికులు ఇబ్బంది ఎదుర్కొంటున్నారని, అన్ని శాఖల్లోకి సీనియర్ డాక్టర్లను రిక్రూట్మెంట్ చేయాలి, అన్ని డిస్పెన్సరీలోనూ ల్యాబ్ సౌకర్యాలను కల్పించాలి, డాక్టర్లు మరియు పారామెడికల్ సిబ్బంది ఏర్పాటు చేయాలి, ఈఎస్ఐ చందాదారులు అనేక ఇబ్బంది ఎదుర్కొంటున్న. ఈ ఆస్పత్రులకు చెల్లించాల్సిన బిల్లులు రావడంలేదని రోగులను చేర్చుకోవడం లేదన్నారు. ఈ బాధలు వెంటనే తొలగిపోయే విధంగా చర్యలు తీసుకోవాలని, కొన్ని కేసుల్లో కార్మికులు రెఫరల్ ఆస్పత్రుల్లో చేరినప్పుడు సొంతంగా డబ్బులు పెట్టుకోమని ఒత్తిడి వస్తుంది. అలా సొంతంగా డబ్బులు పెట్టుకున్న కార్మికులు ఈఎస్ఐ వెంటనే బిల్లులు చెల్లించడం లేదు. అలాంటివారికి వెంటనే బిల్లులు చెల్లించాలి. సిమ్స్ ఆస్పత్రిలో ఈఎస్ఐ సౌకర్యాన్ని పునాదించాలి, సిమ్స్ ఆస్పత్రికి చెల్లించాల్సిన బకాయిలను తక్షణమే చెల్లించాలి, తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న దయాలసిస్ రోగులను ఆదుకోవాలి, కార్మికులందరినీ ఈఎస్ఐ లో చేర్చడానికి కృషి చేయాలని చెప్పి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నేత టి సుబ్రమణ్యం నగర అధ్యక్షులు పి మునిరాజా హాకర్స్ కార్యదర్శి పి బుజ్జి హమాలి కార్యదర్శి రమేష్ టీటీడీ కాంట్రాక్ట్ కార్మికుల యూనియన్ కార్యదర్శి రఘు బాలయ్య ,మల్లికార్జున్ రావు, రవి ,శివ తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ సేవలను ఉపయోగించుకోండి: పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్



పల్నాడు జిల్లా. నరసరావుపేట. మే 26 (ప్రజాపాలన ప్రతినిధి): పల్నాడు జిల్లాలో ప్రజలకు ప్రధాన అవసరాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను పొందాలనుకునే వారికోసం ప్రతి ఐదు సచివాలయాలకు ఒక ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి పేర్కొన్నారు. జిల్లావ్యాప్తంగా 538 సచివాలయాలకు గాను 107 సచివాలయాలలో ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. కలెక్టరేట్ లోని మీడియా సెంటర్ వద్ద 4 విడత 45 ఆధార్ కేంద్రాల కిట్స్ (పరికరాల) ను గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పల్నాడు జిల్లా వ్యాప్తంగా నాలుగు దఫాల్లో ఆధార్ పరికరాలు (కిట్స్) ను ప్రజల అవసరాల నిమిత్తం పంపిణీ చేయడం జరిగిందన్నారు. తొలి విడతలో 18, రెండవ విడతలో 29, మూడవ విడుదల 15 పంపిణీ చేశామన్నారు. 0 టు 5 లోపు చిన్నారులకు ఆధార్ కేంద్రాలలో వివరాలను నమోదు చేసి కార్డులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలోని అన్ని సచివాలయాల పరిధిలో ఆధార్ వివరాల అప్ డేట్ నమోదు ప్రక్రియ కొనసాగుతుందన్నారు.10 ఏళ్ల కిందట ఆధార్ కార్డులు పొందినవారు, తప్పనిసరిగా వారి కార్డులను అప్ డేట్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఆధార్ కార్డును అప్ డేట్ చేసు కోవచ్చు అని అన్నారు.

## మంచి నీటిని పైపులైనుకు శంకుస్థాపన చేసిన కార్పొరేటర్ యర్రగొర్ల

విజయవాడ ప్రజా పాలన ప్రతినిధి: శుక్రవారం స్టేట్ ప్రణాళికా బోర్డు ఉపాధ్యక్షులు మరియు విజయవాడ సెంట్రల్ శాసనసభ్యులు మల్లాది విష్ణువర్ధన్ ఆదేశాలతో ఉదయం 64వ డివిజన్ బర్మా కాలనీ బి వన్ , బి టు అపార్ట్మెంట్ల వద్ద మంచినీటి సప్లై వీఎంసి వాటర్ నిల్వ ఉండే బావి (అండర్ సొంపు) కి స్థానిక నివాసితులతో కలిసి కార్పొరేటర్ యర్రగొర్ల తిరుపతమ్మ శంకుస్థాపన చేశారు. అనంతరం కార్పొరేటర్ తిరుపతమ్మ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోకపోగా వీఎంసి వాటర్ పైప్ ద్వారా వచ్చే మంచి నీటిని డైరెక్ట్ గా అపార్ట్మెంట్ పై అంతస్తుకి మోటార్ ద్వారా పంపించడంతో మోటారు తరచూ వైండింగ్ కాలిపోతుంది అని గత రెండు నెలల క్రితం జరిగిన గడపగడపకు పాదయాత్రలో మల్లాది విష్ణు దృష్టికి తీసుకురాగా వెంటనే సంబంధిత అధికారులను ఈ సమస్యను వీలైనంత త్వరలో పరిష్కరించాలని ఆదేశించారు. సుమారు 8 లక్షల రూపాయల అంచనాలతో సంబంధిత అధికారులు, కార్పొరేటర్ తిరుపతమ్మ శ్రీరాములు ఆధ్వర్యంలో శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించి వెంటనే పనులు ప్రారంభించడంతో స్థానిక నివాసితులు సంతోషంతో మల్లాది విష్ణు , కార్పొరేటర్ తిరుపతమ్మ శ్రీరాములు స్థానిక నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కోఆర్డినేటర్ ఎస్.కె ఇస్మాయిల్ , ఇన్చార్జ్ జిల్లెల్ల శివశంకర్, సచివాలయ కన్వీనర్లు బర్మా కాలనీ అనిల్, అగురు త్రినాథ్, కొమరవల్లి నాగమణి, ఎస్. సునీల, సచివాలయ శానిటరీ సెక్రెటరీ జ్యోతి, నాయకులు మేడా రమేష్, తాండవ కోటి చైతన్య , గుర్రాల ఏసుబాబు, రౌతు దుర్గారావు, వి.ఎం.సి అధికారులు వాటర్ సప్లై ఏ.ఈ అరుణ్ కుమార్, ఇన్స్పెక్టర్ గోవిందు, మధు, కాంట్రాక్టర్ కొల్లి కోటిరెడ్డి మరియు స్థానిక నివాసితులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## టైలరింగ్ లో శిక్షణను సద్వినియోగం చేసుకుని కుటుంబానికి ఆసరాగా నిలవాలి



రాజమహేంద్రవరం: ప్రజాపాలన ప్రతినిధి: కుట్టు మిషన్ శిక్షణను సద్వినియోగం చేసుకొని కుటుంబాలకు ఆసరాగా ఉండాలని తూర్పుగోదావరి జిల్లా ఓ ఎన్ జి సి ఎసెట్ మేనేజర్ అమిత్ నారాయణ్ అన్నారు. శుక్రవారం ఆనం కళా కేంద్రం వద్ద గల అంబేద్కర్ భవనంలో ఆల్ ఇండియా ఓఎన్జిసి ఎస్సి ఎస్టి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో , శాంతి వెల్ఫేర్ అసోసియేషన్ సౌజన్యంతో నిరుపేదలైన ఎస్సీ, ఎస్టీ మహిళలకు రూ 3.5 లక్షల వ్యాయామంతో 45 రోజులు టైలరింగ్ లో శిక్షణ ఇచ్చి ఉచితంగా కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఓఎన్జిసి తూర్పుగోదావరి జిల్లా ఎస్సెట్ మేనేజర్ అమిత్ నారాయణ హాజరయ్యారు. టైలరింగ్ లో శిక్షణ పొందిన మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓఎన్జిసి సంస్థ బాధ్యతాయుతంగా తన సి. ఎస్. ఆర్ నిధులతో వివిధ ప్రాంతాలలో అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎస్సీ ఎస్టీలు అధికంగా ఉన్న మారుమూల ప్రాంతాలలో 9 గ్రామాలలో రూ 32 లక్షల వ్యయంతో ఆర్.ఓ ప్లాంట్లు ఏర్పాటు చేసి, ట్యాంకర్ల ద్వారా మంచినీటి సరఫరా చేస్తున్నామని వివరించారు. రాజమండ్రి సెంట్రల్ జైల్లో ఖైదీలకు ఓఎన్జిసి సహకారంతో జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో ఆర్.ఓ ప్లాంట్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. శాంతి వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు విజయ్ కుమార్ మాట్లాడుతూ దేశంలో ఓఎన్జిసి సంస్థ మాత్రమే తన సి. ఎస్. ఆర్ నిధులు కేటాయించి నిరుపేదలు ఉన్న ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తుందని కొనియాడారు. టైలరింగ్ లో శిక్షణ పొందిన మహిళలకు మార్కెటింగ్ తో పాటు జాబ్ రిసోర్సెస్ కల్పించేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓఎన్జిసి జనరల్ మేనేజర్ పి జనార్దన్ రావు, సి.ఎస్.ఆర్ ఇన్చార్జి శ్రీనివాసరావు, సీ.ఈ.సీ మెంబర్లు సిహెచ్ రాము, ఎస్ రాజ్ కుమార్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు జల్లి ప్రసాద్, జీ.వై రత్నం, సిహెచ్ మురళి, బి. వెంకటేశ్వరరావు, ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా నాయకులు తాళ్లూరి బాబు రాజేంద్రప్రసాద్, కోరుకొండ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## కోర్టు అనుమతి పొందిన తర్వాతే రాజకీయాలకు అతీతంగా ఖమ్మంలో ఎన్టీఆర్ విగ్రహం ఆవిష్కరణ...




హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి): ఖమ్మం జిల్లాలోని లకారం ట్యాంక్ బండ్ వద్ద సుమారు మూడేళ్ళ క్రితమే ఎన్టీఆర్ విగ్రహాన్ని పెట్టాలని తాము సంకల్పించినట్లు ఆ తరువాతే ఈ విషయం గురించి మంత్రి పువ్వాడ తో చర్చించినట్లు తెలిపారు తానా పూర్వ అధ్యక్షులు,ఎన్ ఆర్ ఐ తాళ్ళూరి జయశేఖర్. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన విగ్రహ శిల్పి పట్టాభి వర్మ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ విగ్రహం ఎటువంటి దురుద్దేశంతో పెట్టట్లేదని, ఎన్టీఆర్ అందరివాడని, తాను గతంలో తానా అధ్యక్షుడిగా పని చేసినప్పుడు ఖమ్మం జిల్లాలో పలు సేవా కార్యక్రమాలు తానా ఆధ్వర్యంలో చేశామన్నారు. ఈ చెరువు తాగు నీటికి సంబంధించినది కాదని, తమకు భగవంతుడు అంటే సంపూర్ణ విశ్వాసం అని, ఎవరి మనోభావాలను దెబ్బతీయాలన్నది తమ ఉద్దేశ్యం కాదన్నారు. శిలా ఫలకం పై తాము "దాన వీర శూర కర్ణ సినిమాలో ఎన్టీఆర్" అని ప్రచురించినట్లు ఆయన తెలిపారు. రాజకీయాలకు అతీతంగా ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నామని, తెలుగు వారి ఆత్మగౌరవానికి ప్రతీకగా ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు దొడ్డ రవి,శిల్పి పట్టాభి వర్మ, ఉప్పలపాటి చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## టీబీఎస్ఎస్ సింగరేణి విభాగం నూతన కన్వీనర్ల నియామకం



మంచిర్యాల టౌన్, మే 26, ప్రజాపాలన: సింగరేణిలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం టీబీఎస్ఎస్ ను బలోపేతం చేస్తామని సింగరేణి విభాగం అధ్యక్షుడు రవి మోతే అన్నారు. శుక్రవారం ఆర్ కే 5 బీ గని లో టీబీఎస్ఎస్ సింగరేణి విభాగం నూతన కన్వీనర్ లను నియమించారు. నియామక ఉత్తర్వులను ఆయన వారికి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సింగరేణిలో బలహీన వర్గా లైన కార్మికుల హక్కుల కొరకు పోరాటం చేయాలని ఆయన పిలుపునిచ్చారు నిబద్దతో పనిచేయాలని సూచించారు. జనరల్ షిఫ్ట్ కన్వీనర్ గా హరి నాయక్ ఏ రిలే కన్వీనర్ గా జ్యోతి ప్రసాద్ బీ రిలే కన్వీనర్ గా నాగరాజు సీ రిలే కన్వీనర్ గా సోమయ్య ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన వీరిని అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జాడి క్రాంతి కుమార్ చెన్నూరి రమేష్ సిదర్ల మల్లేష్ రాజేశంమల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## పాలిసెట్ 2023 ఎంట్రన్స్ లో సత్తా చాటిన భాస్కర మెమోరియల్ స్కూల్ విద్యార్థులు..







ఎర్రుపాలెం మే 26 శుక్రవారం (ప్రజా పాలన ప్రతినిధి): నేడు ప్రకటించిన పాల్ సెట్ 2023 ఎంట్రన్స్ ఫలితాలలో మండల పరిధిలోని శ్రీ భాస్కర మెమోరియల్ స్కూల్ మీనవోలు గ్రామానికి చెందిన కర్ణాటక తరుణ్ రెడ్డి 415 (ఎంపీసీ)%ఽ% 219 (ఎం బైపీసీ ) అదేవిధంగా లక్కిరెడ్డి శ్రీనివాసరెడ్డి 641 (ఎంపీసీ)%ఽ% 285 (ఎం బైపీసీ)ర్యాంకులతో ఘనవిజయం సాధించారు. విద్యార్థులకు ప్రాథమిక దశ నుండి సబ్జెక్టుపై పూర్తి అవగాహనతో కూడిన బోధన జరగటం వల్ల ఈ ర్యాంకులు సాధ్యమయ్యాయని శ్రీ భాస్కర స్కూల్ కరస్పండేటెడ్ శ్రీ భట్ల పెనుమర్తి సూర్యనారాయణ ,డైరెక్టర్ బి వెంకటేశ్వరరావు ,మరియు ఉపాధ్యాయులు అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు విజయం సాధించిన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు .

## కర్ణాటక రాష్ట్రంలో బుడగ జంగాల బిడ్డ ఎమ్మెల్యే కావడంతో సంతోషాన్ని వ్యక్తం చేసిన ఇబ్రహీంపట్నం మాజీ సర్పంచ్ కప్పరి లక్ష్మయ్య



ఇబ్రహింపట్నం మే తేది 26 ప్రజాపాలన ప్రతినిది: కర్ణాటక రాష్ట్రం కొల్లార్ నియోజకవర్గం ఎమ్మెల్యే (బేడ బుడగ జంగం బిడ్డ) కొత్తూరు జి. మంజునాథ్ రెండవసారి జనరల్ స్థానం నుండి 32 వేల మెజార్టీ పైగా గెలవడం జరిగింది, ఆయన నివానంలో కలిసిన ఇబ్రహీంపట్నం మాజీ సర్పంచ్ కప్పరి లక్ష్మయ్య శాలువాతో సత్కరించడం జరిగింది.

## తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో వికలాంగులను విస్మరించిన రాష్ట్ర ప్రభుత్వం

**21రకాల ఉత్సవాల్లో వికలాంగులకు స్థానం లేదా ?**



ఇబ్రహింపట్నం మే తేది 26 ప్రజాపాలన ప్రతినిధి :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు 2023 జూన్ 2నుండి 22 వరకు అట్టహాసంగా జరపాలని నిర్ణయించింది. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక స్వాగతిస్తున్నది. 21రోజుల పాటు దశాబ్ది ఉత్సవాలు రాష్ట్రమంతటా జరిపి ప్రభుత్వం చేసిన అభివృధి ప్రజలకు వివరించాలని ఉత్సవాలు జరుపుతున్నారు. ప్రభుత్వం అధికారికంగా జరుపుతున్న ఉత్సవాల్లో అన్ని వర్గాలు, సామజిక తరగతులు, ప్రభుత్వ పథకాలపై 21రకాల కార్యక్రమలు చేయాలని నిర్ణయించారు .కానీ తెలంగాణ రాష్ట్ర జనాభాలో 12శాతం ఉన్న వికలాంగులకు దశాబ్ది ఉత్సవాలలో స్థానం దక్కలేదు. రాష్ట్ర ప్రభుత్వం వికలాంగుల సంక్షేమం కోసం గత 10 ఎండ్లలో ఎలాంటి చర్యలు తీసుకోలేదని ప్రభుత్వ నిర్ణయాన్ని బట్టి అర్థం అవుతుంది. దేశంలో ఎక్కడ లేని విధంగా వికలాంగుల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రచారం చేసే వారికి దశాబ్ది ఉత్సవాలలో వికలాంగులను విస్మరించింది కన్పించడం లేదా? 2016 ఆర్ పి డి చట్టం ప్రకారం ప్రభుత్వం అధికారికంగా జరుపుతున్న ఉత్సవాల్లో వికలాంగులను భాగస్వామ్యం చేయాలి కానీ ప్రభుత్వం రూపొందించిన కరపత్రంలో వికలాంగుల ప్రస్తావన లేకపోవడం దురదృష్టకరం. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాల్లో వికలాంగులను భాగస్వామ్యం చేయాలని, ప్రత్యేకంగా ఒక్క రోజు వికలాంగుల వేడుకలు జరపాలని ఎన్ పి ఆర్ డి డిమాండ్ చేస్తుంది. అశాన్నగారి భుజంగారేడ్డి జిల్లా అధ్యక్షులు జేర్కోని రాజు జిల్లా కార్యదర్శి దేవరంపల్లి రాజశేఖర్ గౌడ్ జిల్లా కోశాదికారి వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రంగారెడ్డి జిల్లా కమిటీ

## జిల్లాస్థాయిలా గెలుపొందిన సీఎం కప్ క్రీడాకారులు..



ఎర్రుపాలెం మే 26 శుక్రవారం (ప్రజా పాలన ప్రతినిధి):ఈనెల 22న ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలోజిల్లాస్థాయి సీఎం కప్పు పోటీలు నిర్వహించారు. ముఖ్యమంత్రి ట్రోఫీలో భాగంగా ఎర్రుపాలెం మండలానికి చెందిన క్రీడాకారులుకార్లు కబడ్డీ, ఖొ..ఖొ విభాగంలో పురుషులు ,మరియు మహిళలు, జిల్లా స్థాయిలో తృతీయ బహుమతి కైవసం చేసుకున్నట్లు ఎంపీడీవో శ్రీనివాసరావు తెలిపారు .ఎరుపాలెం మండలం పరిషత్తు కార్యాలయంలో ఎంపీపీ దేవరకొండ శిరీష అధ్యక్షతన విజేతలైన క్రీడాకారులకు ట్రోఫీ తో పాటు మెడల్స్ ఇచ్చినారు .ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి ఎంపిపి దేవరకొం శిరీషమాట్లాడుతూ మండలం నుండి జిల్లా స్థాయిలో సీఎం కప్పు గెలుపొందడం అభినందనీయమని మండలానికి మంచి పేరు తీసుకొచ్చారని కొనియాడుతూ రాష్ట్రస్థాయిలో కూడా బహుమతులు గెలవాలని క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేశారు . అదేవిధంగాజిల్లా జట్టు నుండి రాష్ట్ర స్థాయి సీఎం కప్పుకు ఐదుగురు విద్యార్థులు ఎంపికైనట్లు చెప్పారు. కబడ్డీ లో పి శ్రీనివాసరావు, అంజయ్య,ఖొ..ఖొ లో బాలికల విభాగం నుంచి నాగజ్యోతి ,చంద్రకళ ,ఉమాదేవి, ఎంపికైనట్టు చెప్పారు. కార్యక్రమంలో జడ్పిటిసి కవిత, తహసిల్దార్ తిరుమల చారి,ఎంపీడీవో శ్రీనివాసరావు,ఎస్సై సురేష్ ,వ్యాయామ ఉపాధ్యాయులు, చిన్ని విజయరాజు, మారాబత్తుల జమలయ్య ,సత్యనారాయణ రెడ్డి, నాగేశ్వరావు, త్రిపుర ,సాంబశివరెడ్డి, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద గోపతి నుండి విద్యుత్ సరఫరా చేసిన విద్యుత్ శాఖ



మధిర రూరల్ మే 26 ప్రజాపాలన ప్రతినిధి శుక్రవారం నాడు మధిర పట్టణంలోని 132 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ కు పెద్దగోపతి 220 కెవి సబ్ స్టేషన్ నుండి విద్యుత్ సరఫరా అయ్యే విధంగా ట్రాన్స్కో , ఎన్పీడీసీఎల్ ఉన్నతాధికారుల సమక్షంలో సబ్ స్టేషన్ చార్జింగ్ చేశారు. ప్రస్తుతం ఇప్పటివరకు ఆంధ్ర ప్రాంతంలోని చిలకల్లు నుండి మధిర 132కెవికి సరఫరా అయ్యే విద్యుత్ స్థానంలో తెలంగాణ ప్రాంతంలోని ఖమ్మం పట్టణ సమీపంలోని పెద్దగోపతి నుండి విద్యుత్ సరఫరా అవుతుండటంతో మధిర, ఎర్రుపాలెం, బోనకల్ మండలాల విద్యుత్ వినియోగదారులు ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న చిరకాల వాంఛ నెరవేరుతున్నట్లుంది. దీనితో చిలకల్లు నుండి విద్యుత్ సరఫరా అయ్యే సమయంలో ఏర్పడే అంతరాయాలను పెద్దగోపతి నుండి విద్యుత్ సరఫరా చేయడంతో విద్యుత్ అంతరాయాల్ని అధిగమించి నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేసే అవకాశం ఉంటుంది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ట్రాన్స్కో చీఫ్ ఇంజనీర్ శ్రీరామ్ కుమార్ ,ఎన్పీడీసీఎల్ ఖమ్మం సర్కిల్ సూపర్నెండింగ్ ఇంజనీర్ సురేంద్ర గారు, ట్రాన్స్కో ఎస్ ఈ బి. శ్రీనివాస్ వైరా డి ఈ శ్రీకృష్ణ , ట్రాన్స్కో డిఇ లు కృష్ణారావు, రామకృష్ణ, అంజయ్య, దాస్ మధిర ఏ డి ఈ ఎం అనురాధ , ట్రాన్స్కో ఏడిఈ గురవయ్య మధిర పట్టణ, రూరల్, ఎర్రుపాలెం, మామునూరు అసిస్టెంట్ ఇంజనీర్స్ అనిల్ కుమార్, నాగేశ్వరావు , అనూష, శ్రీనివాసరావు తదితర విద్యుత్ శాఖ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## వృత్తి శిక్షణ పొందిన ప్రతి ఒక్కరికి లక్ష సహాయం అందించాలి

**.. బిసి సంఘం నాయకులు కోడూరు చంద్రయ్య**



జన్నారం, మే 26, ప్రజాపాలన: కులవృత్తి లో శిక్షణ పొందిన ప్రతి ఒక్కరికీ రాష్ట్ర ప్రభుత్వం లక్ష రూపాయల నగదు ఆర్థిక సహాయం అందించాలని బిసి సంఘం నాయకులు, అఖిల భారతీయ కుమ్మర ప్రజాపతి కుంభాకర్ మహా సంఘం తెలంగాణ రాష్ట్ర కమిటీ అడ్వైజరీ బోర్డు సభ్యులు కోడూరు చంద్రయ్య డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో స్టానిక విలేకరుల తో మాట్లాడారు. బీసీలలోని కుల వృత్తులకు లక్ష రూపాయలు ఆర్థిక సహాయం ప్రభుత్వం పరంగా అందజేయాలని ఈ నెల 18 న మంత్రి వర్గ సమావేశం లో ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. కుమ్మరి కులానికి చెందిన యువకులకు శ్రీరామ నంద తీర్థం శిక్షణ కేంద్రం గతంలో ఆధునిక పరికరాలతో గణేష్ విగ్రహాల తయారీ, కప్పు సాసరుల వాటర్ బాటిల్ మొదలగు అనేక విధాల మట్టి పాత్రలు తయారీకి శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ శిక్షణలో కుమ్మరి, చాకలి, మంగలి, మేదరి, విశ్వబ్రాహ్మణ లకు శిక్షణ ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. మాస్టర్ ట్రెనర్లు ప్రతి మండలం నుండి పదిమందికి శిక్షణ ఇచ్చారని రాష్ట్రంలో నాలుగు వేల మంది యువకులు వివిధ వృత్తుల్లో శిక్షణ పొందారని అన్నారు. శిక్షణ పోందిన వారికి ప్రభుత్వం లక్ష ఆర్థిక సహాయం అందించినట్లయి తే వారు పొందిన శిక్షణ సాకారం అవుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎగుడు భూమన్న, కొత్త పెల్లి రామన్న, కుమ్మరి వృత్తి యువకులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయిలో గెలుపొందిన సీఎం కప్ క్రీడాకారులకు, ట్రోఫీఅందజేత

ఎర్రుపాలెం మే 26 ప్రజాపాలన ప్రతినిధి ఈనెల 22 న ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో ముఖ్యమంత్రి ట్రోఫీ లో భాగంగా ఎర్రు పాలెం మండలానికి చెందిన క్రీడాకారులు కబడ్డీ , ఖో.. ఖో పురుషులు , మహిళలు విభాగంలో జిల్లా స్థాయిలో 3 వ బహుమతి గెలుపొందినట్లు ఎంపీడీవో శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం ఎర్రుపాలెం, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ దేవరకొండ శిరీష, అధ్యక్షతన క్రీడాకారులకు ట్రోఫీ అందజేసి మెడల్స్ ఇచ్చినారు. సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి ఎంపీపీ దేవరకొండ శిరీష మాట్లాడుతూ ఎర్రుపాలెం మండలం నుండి జిల్లా స్థాయిలో సీఎం కప్పు గెలుపొందటం మండలానికి మంచి పేరు తీసుకొచ్చారని సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా జట్టు నుండి రాష్ట్రస్థాయి సీఎం కప్పుకు ఐదుగురు విద్యార్థులు ఎంపికయ్యారు అని అన్నారు. కబడ్డీ.. పి .శ్రీనివాసరావు, ఖో.. ఖో లో బాలికల విభాగం నాగజ్యోతి, చంద్రకళ, ఉమాదేవి , అంజయ్య, ఎంపికైనట్లు అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ దేవరకొండ శిరీష, జడ్పిటిసి శీలం కవిత, తాసిల్దార్ తిరుమల చారి,ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎస్సై సురేష్, వ్యాయామ ఉపాధ్యాయులు చిన్ని విజయరాజ్, జమలయ్య, సత్యనారాయణ రెడ్డి నాగేశ్వరరావు, త్రిపుర, బీమా, సాంబశివారెడ్డి, క్రీడాకారులు , తదితరులు పాల్గొన్నారు.

## రూ 44 లక్షలతో డ్రైనేజ్ ట్రంక్ లైన్ పనులు ప్రారంభోత్సవం



మేడిపల్లి, మే26 (ప్రజాపాలన ప్రతినిధి): హబ్సిగూడ డివిజన్ రామ్ రెడ్డి నగర్లో రూ 44 లక్షలతో డ్రైనేజ్ ట్రంక్ లైన్ పనులను స్థానిక కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ తో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డ్రైనేజీ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ అధికారులు సంతోష్ కుమార్ , డిజిఎం రజనీకాంత్ , మేనేజర్ రవీందర్ ,బిజెపి ప్రధాన కార్యదర్శి చెల్లోజు ఎల్లాచారి, సీనియర్ నాయకులు పెంటవల్లి వెంకన్న ,వెంకటేశ్వర్లు ,లక్ష్మణ్, పుచ్చల అశోక్ , రామ్ రెడ్డి నగర్ కాలనీ అధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్ జనరల్ సెక్రెటరీ బి నాగరాజు , కమిటీ సభ్యులు, సత్యనారాయణ,పుట్ట కృష్ణ , శాంతి కుమార్, శ్రీనివాస్,ఎండీ హుస్సేన్,కుమార్ స్వామి, గౌట్టిక సిధురజు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ గానకోకిల బెల్లి లలిత యాదవ్ అక్క 24వ వర్ధంతి





ఇబ్రహింపట్నం మే తేది 26 ప్రజాపాలన ప్రతినిధి: ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలో ఎల్లపల్లి శ్రీరామ్ యాదవ్ ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా రంగారెడ్డి జిల్లా యాదవసంఘం అధ్యక్షులు బర్ల జగదీష్ ,యాదవ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కసరమోని మల్లేష్ ,రాష్ట్ర నాయకులు మర్రిపల్లి అంజయ్య , ఎల్లపల్లి నారాయణ యాదవ్ ,దండే శ్రీశైలం ముద్దం వెంకటేష్ , గుడ్ల శ్రీశైలం యాదవ్ కసారమోని మహేందర్,బద్ధుల కుమార్, కసారమోని రాజేష్ యాదవ్, పొలమోని మహేష్, బొడుసు వెంకటేష్, శ్రీశైలం యాదవ్, మారమోని శ్రీనివాస్, బైకని మహేందర్ యాదవ్ ,జక్కుల వెంకటేష్, వంగురి శివ శేఖర్, మంతని రవిరాజ్ గుడ్డేటి నరేష్,దాయి నవీన్ యాదవ్, ఆవుల మల్లేష్ యాదవ్,బత్క మహేష్, దాయి ప్రవీణ్,తరుణ్ తేజ్ యాదవ్, జక్కుల వేణు ,శ్రీకాంత్,మహేందర్,తుమ్మటి సురేష్,చరణ్ తేజ్ పాల్గొన్నారు.

## బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం



మేడిపల్లి, మే26 (ప్రజాపాలన ప్రతినిధి):ఉప్పల్ భరత్ నగర్ కాలనీకి చెందిన తుంకుంట మధు ముదిరాజ్ గుండెపోటుతో అకాల మరణం చెందిన విషయం తెలుసుకొని బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు పోగులు దయాకర్ రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి రూ 10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా వారి పిల్లలకు ఎలాంటి చదువు విషయంలో అవసరం ఉంటే బండారు లక్ష్మారెడ్డి సహాయం చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిల్లి నాగరాజు ముదిరాజు , బింగి భరత్ గౌడ్, పంగ రాజేశ్వర్ రెడ్డి, రాజవర్ధన్ గుప్తా, భుజేందర్ గౌడ్, జ్ఞానేశ్వర్ గౌడ్, బోరంపేట రవి ముదిరాజ్,భరత్ రెడ్డి, పరశురాం రెడ్డి, సల్ల శ్రీకాంత్ రెడ్డి,పొగాకు హరి తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన డా.కోట రాంబాబు



బోనకల్, మే 26 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని జానకీపురం గ్రామంలో తేజా ఫంక్షన్ హాల్ నందు జరుగుతున్న షేక్ బాబు సాహెబ్, అమ్రిన్ ల వివాహ రిసెప్షన్ వేడుకకు ప్రముఖ వైద్యులు, పొంగులేటి శ్రీనన్న సైన్యం, మధిర నియోజకవర్గ ఇన్చార్జి లిడా.కోట రాంబాబు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జానకీపురం గ్రామ సర్పంచ్ చిలకా వెంకటేశ్వర్లు, చంద్ర వెంకట్రావ్, చిలకా దాసు, చంద్ర కృష్ణ, చిలకా శివ, షేక్ పాషా, షేక్ బాజి తదితరులు పాల్గొన్నారు.

# నూతన పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలి...

**రాష్ట్రపతి ద్రౌపది ముర్మ్ చేతుల మీదుగా పార్లమెంట్ భవనాన్ని ప్రారంభించాలి...**

**తెలంగాణ ప్రజా సంఘాల జె ఎ సి చైర్మన్ గజ్జెల కాంతం...**




హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి): భారత పార్లమెంట్ నూతన భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలని,28 న పార్లమెంట్ ప్రారంభోత్సవం రాష్ట్రపతి చేతుల మీదుగా నిర్వహించాలని డిమాండ్ చేశారు తెలంగాణ ప్రజా సంఘాల జె ఎ సి చైర్మన్ గజ్జెల కాంతం. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రపంచానికి చాటి చెప్పే విధంగా రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహాన్ని తెలంగాణ రాష్ట్రం లో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాం ఏర్పాటు ను, సెక్రటేరియట్ కు అంబేద్కర్ పేరు పెట్టడాన్ని స్వాగతిస్తున్నామని, అలాగే పార్లమెంట్ భవనానికి భారత రత్న అంబేద్కర్ పేరు పెట్టాలని ప్రధాని నరేంద్ర మోదీ కి విజ్ఞప్తి చేశారు.అంబేద్కర్ రాజ్యాంగం వల్లే తాను ప్రధాని అయ్యానని,మోడీ ప్రధాని అయ్యాక స్వయంగా చెప్పిన విషయాన్ని ఉదాహరించారు. గిరిజన, ఆదివాసి బిడ్డను రాష్ట్ర పతిని చేస్తున్నామని చెప్పిన బీజేపీ అదే గిరిజన బిడ్డ తో పార్లమెంట్ ను ప్రారంభం చేయకపోతే అణగారిన వర్గాలను అవమానించినట్టే అన్నారు. దేశ మొదటి పౌరురాలు పార్లమెంట్ ను ప్రారంభించక పోతే అది రాజ్యాంగాన్ని అవమాన పరిచినట్లే అన్నారు.కేంద్ర ప్రభుత్వం కోట్ల ఉ ద్యోగాలు కల్పిస్తామని చెప్పి, ఒక్క ఉద్యోగం ఇవ్వలేదన్నారు. కర్ణాటకలో మతం పేరిట ప్రచారాలు చేస్తేనే అక్కడ అధికారం కోల్పోయారన్నారు. గుజరాత్ లో 40 వేల మంది ఆడపిల్లలు కనిపించట్లేదని దానిపై ఎందుకు విచారణ చేయరన్నారు. దీనిపై సిబిఐ విచారణ జరిపించాలని అన్నారు. బీజేపీ అధికారం లోకి వస్తే మహిళలకు,అణగారిన వర్గాలకు రక్షణ ఉండదని గుజరాత్ అందుకు నిదర్శనం అన్నారు. యు పి లో అణగారిన వర్గాలకు చెందిన అమ్మాయి లపై అఘాయిత్యాలు జరుగుతున్నా చర్యలు లేవన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాలలో స్కీం లు ఉండవని స్కాం లు మాత్రమే ఉ ంటాయన్నారు. ఈటెల, బండి లకు గుజరాత్ లో ఏం జరుగుతుందో తెలియదా అని ప్రశ్నించారు. బడా భూస్వాములు, పెత్తందార్లు మాత్రమే బీజేపీ లో హడావిడి చేస్తున్నారన్నారు. రైతు బంధు లాంటి గొప్ప పథకాలు బీజేపీ పాలిత రాష్ట్రాలలో ఉన్నాయా అని బండి సంజయ్ సమాధానం చెప్పాలన్నారు. హిందూ మతం పేరు మీద దేశ ప్రజలను రెచ్చగొట్టి పబ్బం గడుపుకోవడం ఆపాలన్నారు. ఏ ఒక్క అభివృద్ధి పని అయినా చేసినట్లు బీజేపీ వాళ్ళు చూపించాలన్నారు.నిత్యావసర వస్తువుల ధరలు, జి ఎస్ టి లు విధించారని, గ్యాస్ ధరలు పెరిగాయని, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచడం ఇవేనా అభివృద్ధి కి సంకేతాలు అని ప్రశ్నించారు. 28 తేదీన రాష్ట్ర పతి చేతుల మీదుగా పార్లమెంట్ ప్రారంభోత్సవం కాకపోతే 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన తెలియ జేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గంధం రాములు,కోలా శ్రీనివాస్, సంజీవ్ నాయక్,కోనేటి సత్యం, గుంటి మంజుల రాణి,దండుగుల రామకృష్ణ, ఎ. ఓదెలు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక మాఫియా అరికట్టిన పోలీస్ శాఖ పలువురు అభినందనలు



మధిర మే 26 ప్రజాపాలన ప్రతినిధి మండలం పరిధిలో రాయపట్నం రేవు నుండి అక్రమంగా పట్టుకున్న పోలీసులు పలువురు అభినందనలు రాయపట్నం ఉసికరేవు నుంచి గత కొంతకాలంగా ఇసుక అక్రమ దందా కొనసాగుతుండగా దీన్ని అదుపు చేసేవారు ఎవరూ లేనందున ఒక వ్యక్తి సమాచారం మేరకు మధిర పట్టణ అడిషనల్ ఎస్సై జి స్వప్న ఎంతో చాకచక్యముతో దాడులు నిర్వహించి రాయపట్నం గ్రామానికి చెందిన ఆరు ట్రాక్టర్లు మధిర పట్టణానికి చెందిన నాలుగు ట్రాక్టర్లను పట్టణ పోలీస్ స్టేషన్ కు తరలించినారు అడిషనల్ ఎస్సై జి స్వప్నను ఈ సందర్భంగా రాయపట్నం గ్రామ ప్రజలు అభినందించారు.

## మానవత్వం చాటుకున్న యువకుడు



మధిర మే 26 ప్రజా పాలన ప్రతినిధి: శుక్రవారం ఉ దయం ఓ మహిళ ఫిట్స్ వచ్చి మధిర మెయిన్ రోడ్డులో క్రింద పడి గిల గిల కొట్టుకుంటున్న సమయం లో అనేకులు అటు గా వెళ్లేవారు అంతే చూసు కుంటూ వెళుతున్నారే తప్ప ఎవరు దగ్గరకు వెళ్లకుండా వేళుతున్నారు. అదే సమయంలో అటుగా వెళు తున్న మధిర లడక్ బజారు యువకుడు మధిర రజక సంఘం సభ్యుడు గౌర్రా జు వెంకటేశ్వర్లు వెంటనే స్పందించి 108కి కాల్ చేసి మధిర ప్రభుత్వ హాస్పిటల్ లో చేర్పించి చికిత్స చేయుంచి మానవత్వం చాటుకున్నారు. ఆమె చిరువ్యాపారఒ చేసుకొనే మంగళగిరి లక్ష్మి అని ఎండవేడిమికి తట్టుకుంటూ తోపుడు బండి మీద చిరువ్యాపారం చేసుకొంటూ బ్రతుకు జీవుడా అంటూ జీవనము సాగిస్తూ ఉన్నది. ఇలా ఎదుటి వ్యక్తి ఆపదలో ఉన్నప్పుడు సహాయం చేయటం మానవ ధర్మం. ఇది చాటుకున్న వెంకటేశ్వర్లుకు పలువురు అభినందనలు తెలియజేసారు.

## పాలిసెట్ ఫలితాలలో రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చాటిన మధిర విద్యార్థినీ



మధిర మే 26 ప్రజాపాలన ప్రతినిధి:తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా శుక్రవారం నాడు విడుదలైన పాలిసెట్ ఎంట్రెన్స్ టెస్ట్ ఫలితాలలో మధిర పట్టణానికి చెందిన భరత్ కోడ్స్ అండ్ టెక్నో స్కూల్ పాఠశాల విద్యార్థినీ మల్లాల సాయి శ్రీజ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయిలో 64వ ర్యాంకు సాధించినట్లు పాఠశాల గౌరవ డైరెక్టర్లు శీలం విద్యాలత వెంకటరెడ్డి ఒక ప్రకటనలో తెలియ జేశారు.ఈ సందర్భంగా భరత్ కిడ్స్ అండ్ టెక్నో స్కూల్ డైరెక్టర్ (శీలం వెంకటరెడ్డి మేనల్లుడు) డాక్టర్ కృష్ణా రెడ్డి,కరస్పాండెంట్ రమ్యారెడ్డి అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీని ప్రత్యేకంగా అభినందించి ముమ్ముందు కూడా సాధారణ విద్యార్థులతో ఇలాంటి అసాధారణ ఫలితాలు సృష్టించే విధంగా కృషి చేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జింకల కోటేశ్వరరావు,డీన్ రవీందర్ రెడ్డి,ఉమా,స్రవంతి, నాగరాజు,అజీమ్,త్రివేణి,రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# దళితులను మోసం చేస్తున్న కేసీఆర్

**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్**



మధిర, మే 26 ప్రజాపాలన ప్రతినిధి: నియోజకవర్గ శాసనసభ్యులు, శాసనసభాపక్ష నేత మల్లు భట్టి విక్రమార్క ఆదేశాలతో లిహాథ్ సే హాథ్ జోడోలి కార్యక్రమంలో భాగంగా మధిర మండలం ఆత్కూరు గ్రామంలో ఎస్సీ కాలనీ నందు ఆత్కూరు గ్రామ శాఖ అధ్యక్షుడు లిబల్లెపోగు సత్యానందం ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరుగుతూ. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ప్రజలకు వివరించారు. ఇంటి ఇంటికి తిరుగుతూ గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ గత ఎన్నికల సమయంలో దళితుడిని ముఖ్యమంత్రి చేస్తానని, దళితులకు మూడు ఎకరాల భూమి పంపిణీ చేస్తామని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని, ఇంటికి ఉద్యోగం ఇస్తామని, కేజీ నుంచి పిజీ వరకు ఉచిత విద్య అందిస్తామని వాగ్దానం చేసి పదేళ్లు కావస్తున్న అమలు చేయకుండా ప్రజలను దగా చేసింది బిఆర్ఎస్ పార్టీ... దళితులకు మూడు ఎకరాల భూమి ఇస్తానని మాట తప్పారని, ఇప్పుడు దళితుబంధు ఇస్తామని చెప్పి దళితులను మరోసారి మోసం చేస్తున్నారని, దళితుల ఓట్ల కోసం రూ. 10 లక్షల ఇస్తామని దళితుబంధు ప్రకటించి అరకొరగా ఇచ్చి దళితులను మోసం చేస్తున్నారన్నారు. పేద ప్రజలకు నిరుద్యోగ భృతి, రైతులకు పంట రుణాల మాఫీ వంటి హామీలు ఇచ్చి నెరవేర్చ లేదన్నారు. తెలంగాణలో ఉండబడే 20 శాతం జనాభా గల దళిత సమాజం కేసీఆర్ చేస్తున్న వలలో, ఉచ్చు లో చిక్కు కోవద్దని కోరారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానేరూ. 500 లకే గ్యాస్ సిలిండర్ ప్రతి ఇంటికి, ఒకేసారి రైతు రుణమాఫీ రూ. 2 లక్షలు రైతుబంధు ఎకరాకు రూ.15 వేలకు పెంపు, 2 లక్షల ఉద్యోగాలు భర్తీ. భూమి లేని ఉపాధి హామీ కూలీలకు ఏడాదికి రూ.12వేలు వైద్యం కోసం కుటుంబానికి సంవత్సరానికి ఉచితముగా 5 లక్షలు. ఆసరా పింఛన్లు ప్రతి అర్హులైనవారందరికీ పింఛన్లు ఇంట్లో ఇద్దరు వృద్ధులు ఉంటే 5000రూపాయలు , ప్రతి వికలాంగులకు 4000 రూపాయలు, ఉపాధి హామీ పథకంలో పని దినాలు కుటుంబానికి 300 రోజులు మరియు రోజు వేతనం 250 తగ్గకుండా ఇవ్వడం జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మధిర మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు లిదారా బాలరాజులి ,లి మండల కిసాన్ సెల్ అధ్యక్షులు లిదుంప వెంకటేశ్వర రెడ్డిలి మండల బీసీ సెల్ అధ్యక్షుడు లిచిలువేరు బుచ్చిరామయ్యలి పట్టణ సోషల్ మీడియా కోఆర్డినేటర్ లిషేక్ జహంగీర్లి మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు లిషేక్ ఫయాజ్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లికర్నాటి రామారావు, సైదల్లిపురం సర్పంచ్ పులి బండ్ల చిట్టిబాబులి. పట్టణ ఐఎన్టీయూసీ అధ్యక్షుడు లిషేక్ బాజీలి పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు లిబిట్రా ఉద్దండయ్యలి కాంగ్రెస్ నాయకులు లిఆదిమూలం శ్రీనివాస్, ఖమ్మం పాటి రవికుమార్. కంచి పోగు లాజరు. ఖమ్మం పాటి నాగయ్య. ఖమ్మంపాటి వీరయ్య. కంటిపూడి పుల్లయ్య.ఖమ్మం పార్టీ ఎస్ పాదం .పలెమల శ్రీను. బెజ్జం జయప్రకాష్. ఎస్కె కాసిం. బొల్లె పోగు మాణిక్యరావు. బొల్లెపోగు లింగయ్య. కిషోర్ పగిడిపల్లి డేవిడ్, పుట్టా పుల్లారావు, జమీల్ పాషా, , మైలవరపు చక్రి,లక్ష్మణరావులి తదితరులు పాల్గొని ఇంటింటికీ ప్రచారం చేసినారు.

# అర్ధరాత్రి ఇసుక అక్రమ రవాణాకు పోలీసులు అడ్డుకట్ట

**గతరాత్రిపదిన్నర సమయంలో రాయపట్నంరేవులో సుమారు పదిట్రాక్టర్లు పట్టుకున్న పోలీసులు రాయపట్నం గ్రామ సర్పంచి ఫిర్యాదు చేసిన ఆగని ఇసుక మాఫియా**



మధిర మే 26 ప్రజాపాలన ప్రతినిధి:మండల పరిధిలో రాయపట్నం లో వైరా నది నుండి అర్ధరాత్రి సమయంలో కొంతమంది అక్రమార్కులు యదేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా కొనసాగిస్తున్న వైనం. ఈ ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని రాయపట్నం గ్రామం సర్పంచి నంద్రు సుశీల సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన అక్రమార్కులు భయపడలేదు ఇసుక రేవుకు అడ్డంగా గాడి కొట్టిన బెదిరిపోలేదు గ్రామంలోని కొంతమంది సహకారంతో యదేచిగా అక్రమ రవాణా సాగిస్తున్నారని ఆరోపణలు ప్రజల నుండి వినిపిస్తున్నాయి. యదేచ్ఛగా సాగుతున్న ఇసుక అక్రమ రవాణాను గత రాత్రి మధిర పట్టణ అదనపు ఎస్సై జి స్వప్న తన సిబ్బందితో దాడి చేయగా సుమారు పది ట్రాక్టర్లు ను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ఇంకా సుమారు 20 ట్రాక్టర్లు పరారైనట్లు గ్రామస్తులు పేర్కొంటున్నారు. అంటే రోజు రాయపట్నం ఇసుక రేవులో సుమారు 50 ట్రాక్టర్లు రాత్రి సమయంలో ఇసుక అక్రమ రవాణాకు పాల్పడుతున్నట్లు గ్రామస్తులు వాపోతున్నారు. గ్రామ పంచాయతీకి రావలసిన ఆదాయం కూడా రాకపోగా కొంతమంది అక్రమార్కులకు ఈ ఇసుక అక్రమ రవాణా ఆదాయ మార్గంగా మారింది.రాత్రి సమయంలో ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేయాలని గ్రామ సర్పంచ్ అధికారులకు విన్నవించారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రాత్రి సమయంలో ఇసుక అక్రమ రవాణా జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని పట్టుబడిన ట్రాక్టర్లను తూ..తూ మంత్రంగా వదిలిపెట్టకుండా కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను రాయపట్నం గ్రామ ప్రజలకు కోరుతున్నారు.

## రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన జలమొని రవీందర్ కి శుభాకాంక్షలు తెలిపిన తెదేపా నాయకులు





ఇబ్రహింపట్నం మే తేది 26 ప్రజాపాలన ప్రతినిధి: ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేయడం కోసం పని చేస్తామని తుర్కయంజాల్ మున్సిపల్ అధ్యక్షుడు రావుల వీరేశం మాట్లాడుతూ. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నుంచి తెలుగుదేశం పార్టీ రెండవసారిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన సందర్భంగా జెలమొని రవీందర్ గారికి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు. ఈ కార్యక్రమంలో ఆదిభట్ల మున్సిపల్ అధ్యక్షులు మెట్టు దామోదర్ రెడ్డి, తుర్కయంజాల్ మున్సిపల్ తెలుగుదేశం ప్రధాన కార్యదర్శి ఎం ఇంద్రజి , సీనియర్ నాయకులు పి వెంకటేష్ గౌడ్, ఎస్టీ సెల్ నాయకులు రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## గీత కార్మిక సహకార ఆర్థిక సంస్థ చైర్మన్ పల్లె రవి కుమార్ గౌడ్‌ను సన్మానించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మాదగోని జంగయ్య గౌడ్



ఇబ్రహింపట్నం మే తేది 26 ప్రజాపాలన ప్రతినిధి: మంచాల మండలం లోయపల్లి గ్రామంలో జరిగిన బొడ్రాయి పండుగ సందర్భంగా గురువారం రాత్రి లోయపల్లి గ్రామానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర గీత కార్మిక సహకార ఆర్థిక చేర్మెన్ పల్లె రవి కుమార్ ను కలిసి చేర్మెన్ అయిన సందర్భంగా శాలువతో ఘనంగా నిర్వహించి అభినందనలు తెలిపిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మాదగోని జంగయ్య గౌడ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ పల్లె రవి కుమార్ గౌడ్ గీత కార్మికులు కోసం గౌడ్ జాతి కోసం ముందుడే గొప్ప నాయకుడు గీత కార్మికులకు ఎలాంటి సమస్యలు ఎదురైన సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేసే గొప్ప నాయకుడు గౌడ జాతి ముద్దు బిడ్డ పల్లె రవి కుమార్ గౌడ్ ఇలాంటి నాయకుడు చేర్మెన్ గా ఎన్నిక అవ్వటం చాలా సంతోషంగా ఉంది అన్నారు. రాబోయే రోజుల్లో గౌడ జాతి ముద్దు బిడ్డగా ప్రజా ప్రతినిధి హొదాలో ఇంకా ఎదగాలి అని అన్నారు ఈ పల్లె రవి కుమార్ గౌడ్ కృషిని గుర్తించి గీత సహకార ఆర్థిక చేర్మెన్ గా నియమించి నందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కి ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియ చేస్తున్నాము ఈ కార్యక్రమంలోగౌడ సంఘం నాయకులు.పల్లె వెంకన్న గౌడ్, రాములు గౌడ్, గిరిధర్ గౌడ్,జానయ్య గౌడ్, బుర్ర బాలరాజు గౌడ్.హనుమంతుల అశోక్ వర్ధన్ గౌడ్, విజయ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పోరు వాల్ పోస్టర్ ఆవిష్కరించిన సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఓరుగంటి యాదయ్య




ఇబ్రహింపట్నం మే తేది 26 ప్రజాపాలన ప్రతినిధి: భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ప్రజా పోరు బాట యాత్ర సందర్భంగా జరుగుతున్న ముగింపు బహిరంగ సభను జూన్ 4 న కొత్తగూడెంలో నిర్వహిస్తున్నట్టు తెలిపారు.బహిరంగ సభ గోడ పత్రికను, కరపత్రాలను మంచాల మండల కార్యదర్శి ఏ. రాజు నాయక్ ఆధ్వర్యంలో మంచాల ఎండిఓ కార్యాలయం వద్ద ఆవిష్కరించారు. ఆవిష్కరణకు ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఓరుగంటి యాదయ్య. ఈ సందర్భంగా ఓరుగంటి యాదయ్య మాట్లాడుతూ సిపిఐ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై తెలంగాణ వ్యాప్తంగా వందలాది యాత్రలు సిపిఐ ఆధ్వర్యంలో జరిగాయని అన్నారు. ఈ సందర్భంగా కొత్తగూడెంలో" ప్రజా గర్జన బహిరంగ సభ జరుగుతుందని అన్నారు.ఈ బహిరంగ సభకు వేలాది మంది ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు. బహిరంగ సభకు సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజ తో పాటు సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ, రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, గోరేటి వెంకన్న, వందేమాతరం శ్రీనివాస్ హాజరు అవుతున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నియర్ నాయకులు ఆల్లిమదిన్, పూల యాదయ్య మండల సహాయ కార్యదర్శి గాలయ్య, వెంకటేష్ పాల్గొన్నారు.

## మడుపల్లిలో ప్రమాదవశాత్తు నీటి తట్టులో పడి చిన్నారి మృతి



మధిర మే 26 ప్రజాపాలన ప్రతినిధి:మధిర మండలం మడుపల్లి గ్రామంలో 5వ వార్డు పరిధిలో పగిడి గోపి చిన్న కుమార్తె(3) ప్రమాదవశాత్తు నీటి తొట్టిలో పడి మరణించింది. విషయం తెలుసుకున్న మధిర మున్సిపల్ వైస్ చైర్మన్ విద్యాలత వెంకటరెడ్డి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యం చెప్పారు. వారి బిఆర్ఎస్ నాయకులు వెంట చింతల వెంకటేశ్వర్లు, వేల్పుల నాగరాజు, సత్యనారాయణ, వేల్పుల బుచ్చయ్య ఉన్నారు.



## "మహేష్28" మాస్ గ్లింప్స్ పై లేటెస్ట్ అప్డేట్.!




ప్రస్తుతం సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా శ్రీలీల మరియు పూజా హెగ్డే లు హీరోయిన్స్ గా నటిస్తున్న అవైటెడ్ సినిమా మాస్ గ్లింప్స్ కోసం మహేష్ ఫ్యాన్స్ అత్యంత ఆసక్తిగా అయితే ఎదురు చూస్తున్నారు. మరి ఈ చిత్రంని దర్శకుడు త్రివిక్రమ్ తెరకెక్కిస్తుండగా మహేష్ మరియు త్రివిక్రమ్ కాంబినేషన్ లో అయితే హ్యాట్రిక్ చిత్రంగా వస్తుండగా భారీ అంచనాలు నెలకొల్పుకోగా ఈ హ్యాట్రిక్ కాంబినేషన్ మాస్ ట్రీట్ కోసం అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. మరి ఈ చిత్రం గ్లింప్స్ విషయంలో అయితే లేటెస్ట్ టాక్ ఒకటి తెలుస్తుంది. ప్రస్తుతం ఈ టీజర్ వీడియో కంప్లీట్ అయ్యింది కానీ ఇంకా బ్యాక్గ్రౌండ్ స్కోర్ మాత్రం ఫైనలైజ్ కావాల్సి ఉందట. దీనితో ఈ వీడియో తాలూకా వర్క్స్ ఇంకా బ్యాలన్స్ ఉన్నాయనే చెప్పాలి. కానీ ఆన్ టైం అయితే ఈ వీడియో మాత్రం వస్తుంది అని చెప్పొచ్చు. ఇక ఈ చిత్రానికి థమన్ సంగీతం అందిస్తుండగా హారికా హాసిని వారు నిర్మాణం వహిస్తున్నారు.

## బిచ్చగాడు 3 ఈసారి పెద్ద ప్లానింగ్ లో విజయ్ ఆంటోని..!



అదేంటో మన తెలుగు హీరోలకు రాని క్రేజ్ తమిళ హీరోలు వారు చేస్తున్న ప్రయత్నాలు మెచ్చి టాలీవుడ్ లో ప్రేక్షకుల మెప్పు పొందుతారు. కోలీవుడ్ స్టార్స్ కి మన తెలుగులో కూడా సూపర్ క్రేజ్ ఉంటుంది. రజినీకాంత్ కమల్ హాసన్ సూర్య విక్రం కార్తీ లేటెస్ట్ గా ధనుష్ ఇలా అందరు తమిళ హీరోలు వారి సినిమాలతో తెలుగులో కూడా సత్తా చాటుతూ వచ్చారు. వీరి దారిలోనే విజయ్ ఆంటోని కూడా బిచ్చగాడుతో తెలుగు ఆడియన్స్ కి దగ్గరయ్యాడు. బిచ్చగాడు సినిమా వచ్చి ఏడేళ్లు అవుతుండగా ఆ సినిమా సెంటిమెంట్ ఇప్పటికీ వర్క్ అవుట్ అవుతుంది. అందుకే లేటెస్ట్ గా వచ్చిన విజయ్ ఆంటోని బిచ్చగాడు 2 సినిమా కూడా తెలుగు ఆడియన్స్ ను మెప్పించింది. తెలుగు ఆడియన్స్ కు ఏమాత్రం నచ్చినా ఆ సినిమాను ఎంతగా సక్సెస్ చేస్తారు అన్నది బిచ్చగాడు 2 తో ప్రూవ్ అయ్యింది. విజయ్ ఆంటోని తెలుగు ఆడియన్స్ మీద పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టారు. ఇదిలా ఉంటే బిచ్చగాడు 3 ప్లానింగ్ లో ఉన్నాడు విజయ్ ఆంటోని. బిచ్చగాడు 2 ని కూడా తెలుగు ఆడియన్స్ ఇంతగా ఆదరించడం చూసి బిచ్చగాడు 3 సినిమాను మరింత ప్లానింగ్ తో చేయాలని ఫిక్స్ అయ్యాడట. బిచ్చగాడు 2 కథ విషయంలో కొద్దిగా మిక్సెడ్ టాక్ రాగా బిచ్చగాడు 3 కథ మీద బాగా వర్క్ చేయాలని అనుకుంటున్నారు. అంతేకాదు బిచ్చగాడు 3 సినిమా తెలుగు ఆడియన్స్ కి మరింత చేరువయ్యేలా తెలుగు స్టార్ ని కూడా అందులో భాగం చేయాలని అనుకుంటున్నాడట. బిచ్చగాడు బిచ్చగాడు 2 రెండు సినిమాలు విజయ్ కి తెలుగు మార్కెట్ పై పట్టు తెచ్చేలా చేశాయి. బిచ్చగాడు తర్వాత అతను చేసిన సినిమాలను వరుసగా తెలుగులో రిలీజ్ చేసినా అంతగా ఆడలేదు కానీ బిచ్చగాడు సెంటిమెంట్ వల్ల బిచ్చగాడు 2 సూపర్ హిట్ అయ్యింది. బిచ్చగాడు 2కి నామ మాత్రపు ప్రమోషన్స్ తోనే రిలీజ్ చేశారు. కంటెంట్ మీద ఉన్న నమ్మకంతో అలా చేశారా లేక బడ్జెట్ సమస్య అన్నది తెలియదు కానీ బిచ్చగాడు రేంజ్ హిట్ కొట్టిన తర్వాత అదే టైటిల్ కి కొనసాగింపుగా వచ్చిన బిచ్చగాడు 2ని ఏదో అలా వదిలారు. అయితే బిచ్చగాడు 3 విషయంలో మాత్రం అలా కాకుండా ఈసారి భారీ బడ్జెట్ తో పర్ఫెక్ట్ ప్లానింగ్ తో ఉన్నట్టు తెలుస్తుంది.

## మరింత గ్రాండ్ గా మారుతున్న పవన్ "ఓజి".!




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా యంగ్ అండ్ టాలెంటెడ్ హీరోయిన్ ప్రియాంకా అరుళ్ మోహన్ హీరోయిన్ గా దర్శకుడు సుజీత్ తెరకెక్కిస్తున్న భారీ చిత్రం ''ఓజి'' కోసం అందరికీ తెలిసిందే. మరి ఈ చిత్రం అయితే ఇప్పుడు శరవేగంగా కంప్లీట్ అవుతుండగా ఈ సినిమాని అయితే ఆల్రెడీ పాన్ ఇండియా ప్రాజెక్ట్ గా ఉంటుంది అని స్ట్రాంగ్ టాక్ ఉండగా ఈ సాలిడ్ ప్రాజెక్ట్ అయితే ఇపుడు మరింత గ్రాండ్ గా మారుతున్నట్టుగా తెలుస్తుంది. ఆల్రెడీ పవన్ నుంచి కావాల్సిన భారీ యాక్షన్ ఎలిమెంట్స్ అన్నీ కూడా ప్లాన్ చేస్తుండగా లేటెస్ట్ గా అయితే ఈ సినిమాలో బాలీవుడ్ నుంచి ఓ స్టార్ హీరో విలన్ గా నటించనున్నాడు అనే టాక్ మరింత క్రేజీగా మారింది. దీనితో అయితే ఆల్రెడీ సినిమాపై ఉన్న మాస్ అంచనాలు మరింత స్థాయిలో పెరిగాయని కూడా చెప్పొచ్చు. మరి ఆ హీరో ఎవరు అనే ఇతర డీటెయిల్స్ అయితే ఇంకా రావాల్సి ఉన్నాయి. ఇక ఈ చిత్రానికి థమన్ సంగీతం అందిస్తుండగా డీవీవీ ఎంటర్టైన్మెంట్స్ వారు నిర్మాణం వహిస్తున్న సంగతి తెలిసిందే.

## ఆదిపురుష్ లో సలార్.. కటౌట్ అదిరింది!



స్టార్ హీరో సినిమా అంటే ఫ్యాన్స్ ఉత్సాహం మామూలుగా ఉండదు. మూవీ ఎనౌన్స్మెంట్ ఇచ్చినప్పటి నుంచి తమ హీరో అలా ఉంటాడు ఇలా ఉంటాడు అని ఊహించుకుంటారు. టైటిల్ ఏదైతో బాగుంటుందో కూడా వాళ్లే ముందుగా ప్లాన్ చేసుకుంటూ ఉంటారు. కొందరు ముందుగా మూవీ ఫస్ట్ లుక్ పోస్టర్ లు కూడా ఎడిట్ చేసి విడుదల చేస్తూ ఉంటారు. నిజానికి చాలా మంది ఫ్యాన్స్ రియల్ లుక్ కన్నా కూడా ఫ్యాన్ మేడ్ లుక్ ని చాలా బాగా ఎడిట్ చేస్తారు. అలాంటి సంఘటనలు గతంలో చాలానే జరిగాయి. తాజాగా ప్రభాస్ ఫ్యాన్ ఓ పోస్టర్ రిలీజ్ చేసారు. ఈ ఫ్యాన్ మేడ్ పోస్టర్ అదిరిపోయింది. ప్రభాస్ సలార్ రెండు మూవీల్లోని ప్రభాస్ లుక్ ని కలిపి ఈ పోస్టర్ రిలీజ్ చేయడం విశేషం. ఒక వైపు ఆదిపురుష్ లోని రాముడు మరోవైపు సలార్ లోని ప్రభాస్ లుక్ రెండింటినీ కలిపి ఎడిట్ చేసిన విధానం ఇప్పుడు మిగిలిన ఫ్యాన్స్ ని ఆకట్టుకుంటోంది. కటౌట్ అదిరింది అంటూ కామెంట్స్ పెడుతున్నారు.. గతంలో ఆదిపురుష్ మూవీ ఎనౌన్స్ చేసినప్పుడు కూడా కొన్ని ఫ్యాన్ మేడ్ పోస్టర్లు వచ్చాయి. నిజం చెప్పాలంటే ఇప్పుడు ఆదిపురుష్ లో డైరెక్టర్ ఓం రావత్ చూపిస్తున్న ప్రభాస్ కన్నా కూడా.. ఫ్యాన్ మేడ్ పోస్టర్ లో ప్రభాస్ లుక్ చాలా అద్భుతంగా ఉంది. అలా చూపించి ఉంటే మరింత బాగుండేది అని ఫ్యాన్స్ అభిప్రాయపడ్డారు. ప్రభాస్ నటించిన ఆదిపురుష్ సినిమా విడుదలకు సిద్ధమైంది. జూన్ 16వ తేదీన ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ మూవీ విడుదల రోజే సలార్ టీజర్ కూడా విడుదల చేయాలని భావిస్తున్నారు. ఈ మేరకు సలార్ టీమ్ అధికారిక ప్రకటన కూడా విడుదల చేసింది. ఇది నిజంగా ఫ్యాన్స్ కి డబుల్ ట్రీట్ లాంటిది. ఈ విషయం తెలియడంతోనే ఫ్యాన్స్ అలా ఆదిపురుష్ లో సలార్ కటౌట్ డిజైన్ చేయడం విశేషం.

## ఒకేరోజు బాలయ్య 2 సినిమాలు.. పండగే!



'రీ రిలీజ్.. రీ రిలీజ్.. రీ రిలీజ్' ఈ మధ్య కాలంలో తెలుగు రాష్ట్రాల్లో బాగా వినిపిస్తోన్న సౌండ్ ఇది. అంతలా గతంలో వచ్చి హిట్ అయిన స్టార్ హీరోల కు సంబంధించిన చాలా చిత్రాలను ఇప్పుడు మరోసారి ప్రేక్షకుల ముందుకు తీసుకు వస్తున్నారు. వీటికి ఇప్పుడు కూడా మంచి రెస్పాన్స్ వస్తుండడంతో ఇదే ట్రెండ్ను హీరోల అభిమానులు కంటిన్యూ చేస్తూనే వెళు_న్నారు. ఇప్పటికే తెలుగులో మహేశ్ బాబు పవన్ కల్యాణ్ జూనియర్ ఎన్టీఆర్ రామ్ చరణ్ అల్లు అర్జున్ సహా ఎంతో మంది స్టార్ హీరోలు నటించిన క్లాసిక్ చిత్రాలు రీ రిలీజ్ అయి సంచలనం సృష్టించాయి. ఇప్పుడు అదే బాటలో నటసింహా నందమూరి బాలకృష్ణ సినిమాలు కూడా మరోసారి తెర పై సందడి చేసేందుకు రెడీ అవుతున్నట్లు తాజాగా సమాచారం బయటకు వచ్చింది. జూన్ పదవ తేదీన నటసింహా నందమూరి బాలకృష్ణ తన పుట్టినరోజును జరుపుకోబోతున్నారు. ఈ సందర్భంగా ఆయన నటించిన చిత్రాల్లో క్లాసిక్ హిట్ అయిన 'భైరవ ద్వీపం' చిత్రాన్ని రీ రిలీజ్ చేయబోతున్నారు. ప్రస్తుతం దీనికి సంబంధించిన 4%ఖ% టెక్నాలజీ వర్క్ జరుగుతోంది. ఇది పూర్తైన వెంటనే ట్రైలర్ ను వదిలి.. అధికారిక ప్రకటన చేయబోతున్నారని తెలుస్తోంది. బాలయ్య పుట్టినరోజు ను పురస్కరించుకుని ఆయన నటించిన మరో సంచలన హిట్ మూవీ 'నరసింహనాయుడు' కూడా రీ రిలీజ్ అవుతున్నట్లు తాజాగా తెలిసింది. ప్రస్తుతం ఈ సినిమా 4కె టెక్నాలజీ వర్క్ కూడా జెట్ స్పీడుతో జరుగుతోన్నట్లు తెలిసింది. త్వరలోనే ఈ సినిమా ట్రైలర్ ను కూడా రిలీజ్ చేస్తారని అంటున్నారు. దీన్ని వరల్డ్ వైడ్గా గ్రాండ్గా రిలీజ్ చేయబోతున్నారు. ఇప్పటి వరకూ టాలీవుడ్ లోని చాలా మంది స్టార్ హీరోల సినిమాలు రీ రిలీజ్ అయ్యాయి. కానీ ఒకే హీరోకు సంబంధించిన రెండు చిత్రాలు మాత్రం ఒకేసారి రాలేదు. అయితే ఇప్పుడు ఆ రికార్డు ను నందమూరి బాలకృష్ణ 'భైరవ ద్వీపం' 'నరసింహనాయుడు' చిత్రాలతో క్రియేట్ చేయబోతున్నారని అంటున్నారు. ఇక ఈ సినిమాల కోసం ఫ్యాన్స్ అందరూ ఎంతో ఆతృతగా చూస్తున్నారని చెప్పొచ్చు.

## "ది కేరళ స్టోరీ" లేటెస్ట్ వసూళ్లు ఇవే!




ది కేరళ స్టోరీ చిత్రం చిన్న సినిమా గా థియేటర్ల లో విడుదల అయ్యి, సెన్సేషన్ క్రియేట్ చేస్తుంది. కంటెంట్ బాగుంటే, ప్రేక్షకులు సినిమాను ఆదరిస్తారు అని మరోసారి ది కేరళ స్టోరీ చిత్రం నిరూపించింది. ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద సూపర్ స్ట్రాంగ్ గా కొనసాగుతోంది. ఈ చిత్రం నిన్న మరో 3.10 కోట్ల రూపాయల వసూళ్లను రాబట్టింది. దీంతో ఈ సినిమా ఇప్పటి వరకూ 213.47 కోట్ల రూపాయల వసూళ్లను రాబట్టింది. ఫిమేల్ లీడ్ తో సినిమా ఈ తరహా వసూళ్లు రాబట్టడం పట్ల చిత్ర యూనిట్ సంతోషం వ్యక్తం చేస్తోంది. ఈ తరహా చిత్రం 200 కోట్ల క్లబ్ లో చేరడం ఇదే తొలిసారి. లాంగ్ రన్ లో ఈ చిత్రం మరింత వసూళ్ళను రాబట్టే అవకాశం ఉంది. వీకెండ్ మళ్ళీ మొదలు కావడం తో కలెక్షన్స్ జోరు పెరిగే అవకాశం ఉంది. సుదిప్తో సేన్ దర్శకత్వం లో తెరకెక్కిన ఈ చిత్రం లో అదా శర్మ, సిద్ధి ఇద్నానీ లు కీలక పాత్రల్లో నటించారు.




Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989